# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 6, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




3లో...

## టీకా వికటించి పసికందు మృతి

పీహెచ్‌సీ ఎదుట బంధువుల ఆందోళన

కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల వేడుకోలు




**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుంది. ఎట్టకేలకు కులగనన సర్వే నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించింది. రాజకీయరంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్ద కాలంగా బీసీలు పోరాటం చేస్తున్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ పదవులకు పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ సముచిత ప్రాధాన్యత కల్పించడం లేదని బీసీలు ఆందోళన చేపట్టారు. వివిధ పార్టీలలోని బీసీలంతా ఐక్యమై ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ కులగనన చేసి తీరుతామని ఇచ్చిన హామీ ని నిలుపుకున్నారు.


# స్థానిక ఎన్నికల్లో సముచిత.. ప్రాధాన్యత

2వ పేజీలో...

- కుల గణన చారిత్రాత్మక మంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- రాష్ట్రంలో బీసీలు 56 శాతం
- ఫలించిన బీసీల ఐక్యతారాగం
- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

## బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ నిర్ణయం

అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, బిజెపి బీసీలకు 42 సీట్లు ఇస్తామని హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్



# కుల గణనపై ప్రజల్ని.. తప్పుదోవ పట్టించొద్దు

**రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



మంథని, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటనలో కోరారు ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు. కులగణన సర్వే ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. అయినా కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ను అశాస్త్రీయంగా నిర్వహించింది. పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు.

2వ పేజీలో...




2వ పేజీలో...

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
- మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేసి ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఓ పి సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్

# స్థానిక ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవుతుందో వేచి చూడాలి. సర్వే ప్రకారం రాష్ట్రంలో 56. 33 బీసీలు ఉన్నట్లు తేల్చారు. ఉన్న జనాభాలో సగభాగానికి పైగా బీసీలు ఉండటంతో కాంగ్రెస్ కూడా ఎన్నికలలో సరి అయిన ప్రాధాన్యత కల్పించేందుకు అడుగులు వేస్తుంది. జరగబోయే స్థానిక సమరంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రకారం సీట్లు కేటాయించకపోతే నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ముందు చూపుతో 42 శాతం సీట్లు ఇస్తామని తేల్చి చెప్పింది. చట్టపరంగా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. పార్టీ పరంగా ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు ఇస్తారు జరగబోయే రాజకీయ పరిణామాలను గమనించాల్సిందే. కుల గణన జరగాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటులో డిమాండ్ చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వము కుల గణన చేసి దేశ స్థాయిలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. 2014లో బీసీ జనాభా 51 శాతం ఉండగా సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ప్రస్తుతం బీసీ జనాభా 56.33 శాతానికి చేరుకుంది. ప్రతి సంవత్సరం బీసీ జనాభా పెరుగుతుంది. ఎస్సీలు 17.43 ఉండగా ఎస్టీలు 10.45 ఉన్నారు. బీసీలు 46.25 ఉండగా బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అంతా కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా 56.33 ఉన్నట్లు కుల గణనసర్వే నివేదిక తేల్చి చెప్పింది. దేశంలో 1931లో జరిగిన కులగణనవివరిది. ఆ తర్వాత నిర్వహించలేదు. బిసి ఎస్సి ఎస్టి బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరిచేందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టి సంవత్సర కాలంలో పూర్తిగా వించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత బీసీలకు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. బలహీన వర్గాలు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికలను రూపొందించి అమలు చేసే నిమిత్తం ఈ సర్వేను చేపట్టారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వారికి కూడా అందనున్నాయి. రాష్ట్రంలో 2024 నవంబర్ 6న సర్వే ప్రారంభించి అదే సంవత్సరం డిసెంబర్ 25న పూర్తి చేశారు. అన్ని వర్గాల అభిప్రాయాలతో సర్వేను శాస్త్రీయమైన పద్ధతిలో చేశారు. ఏది ఏమైనాప్పటికీ సర్వే తో బీసీలకు వివిధ రంగాలలో మరింత ప్రాధాన్యత పెరగనుంది. తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని బీసీలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఐకమందు కూడా ఐక్యతతో తమ సత్తా చూపిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ఉంది ఆదిపత్యాన్ని చాటుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహ రించనున్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈనెల 15 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల హీట్ పెరుగుతుంది. రిజర్వేషన్లు తేలాల్సి ఉంది.

# కుల గణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెలుస్తుందన్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికీ ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తాం. రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతాం ఇందులో ఎలాంటి సందేహం లేదు అని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్దిని నిరూపించుకుంటాం. బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలు ఈ మాట చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వత్తాసు పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా. మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు అని ప్రతిపక్షాలకు సూచించారు.



## వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

బోయినిపల్లి, ప్రభాతవార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలోని రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ఉండడం కోసం ముందస్తు చర్యలలో భాగంగా వివిధ గ్రామాలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ అభిషేక్ రావు తనిఖీ చేస్తున్నారు. ఈ నెల పదవ తేదీ లోగా అన్ని గ్రామాలను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకుంటామన్నారు. ఇందులో భాగంగా మల్లాపూర్, మన్వాడ, కొత్తపేట గ్రామాలలో నీటి సరఫరా స్థితిని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో చేతిపంపులు, మంచి నీటి సరఫరా మోటార్లను పరిశీలించారు. ఏమైనా రిపేర్స్ తలెత్తితే 24 గంటలలోగా బాగు చేయించాలని కార్య దర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, హెల్పర్లు, పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2025 – 26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో భాగంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కి ధన్యవాదాలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, అలాగే ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు పరశురామ్, ఎడపల్లి అధ్యక్షతన బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ రాజూరి, స్వామికుమార్, రమేష్, అనిల్, సాయికుమార్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కళ్యాణం, మెరుపుల గంగాధర్, సుంకపాక ప్రభు, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుల తడకలుగా కులగణన సర్వే

### మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు



బోయినిపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పుల తడకగా, కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని బోయినిపల్లి మండల బిఆర్ఎస్ నాయకుడు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు అన్నారు. కులగణన సర్వే పై బుధవారం మండల మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2 లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని అయిన మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రి మండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని అన్నారు. ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో నలుగురు బీసీలకు స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు.

## సంపన్నులకు రాయితీలు..పేదలకు కొర్రీలు

వీణవంక, ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల తక్షణ అవసరాలకు కేంద్ర బడ్జెట్ తీవ్ర మోసం చేసిందన్నారు. మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగు బాటు, ప్రజల్లో



కొనుగోలు శక్తి తగ్గి పోవడం కారణంగా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి ప్రస్తుత బడ్జెట్ సవరణ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత రైతాంగానికి కనీస మద్దతు ధర, దేశ వ్యాప్తంగా రుణ మాఫీ చేయాలని అనేక పోరాటాలు చేసిన బడ్జెట్ లో ఎలాంటి హామీ ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ డి. వెంకటేష్, హమాలీ కార్మికులు మంత్రి రవి, కీర్తి శివ, యారరమేష్, ఆవుల రాజు, కోరే రాజు, రాజేందర్, రాజేష్, సాగర్, నాగరాజు, ఒడెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త;

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్, రాజేష్ ఠాకూర్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, కొమ్ము అశోక్, రవికుమార్, ఉడుగుల మహేందర్, ముకుంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. సైకాలజీకి సంబంధించిన వార్డును, పిడియాట్రిక్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, గర్భిణీలకు సంబంధించి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు, నార్మల్ డెలివరికి సంబంధించి ట్రీట్ మెంట్ ఎలా ఇస్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అదే విధంగా పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని నాణ్యమైనది అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల చికిత్సలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ ను పరిశీలించి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ప్లాట్ఫామ్ నిర్మాణం మంజూరు చేసి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసుధన్, డా. ఏ. సుమన్ రావు, ఇన్‌ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ యాకుబ్ పాషా, డిప్యూటీ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్, సిఎ ఎస్ ఆర్ ఎం ఓ లు, వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న తూడి లచ్చన్న

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామంలో కోటేపల్లి పద్మ రోజువారి కూలీ పనులకు వెళ్ళి జీవనం కొనసాగిస్తుంది. కూలీ పనికి వెళ్లగా తలకు దెబ్బ తగలగా బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిందని హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. విషయం తెలుసుకున్న టిఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 10,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ముమ్మాటికీ రాజకీయ కుట్రే

చందుర్తిఫిబ్రవరి05,ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ పూర్తి రాజ్యాంగ విరుద్ధమని,ఇది రాజకీయ కుట్రేనని మాల మహానాడు జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ వర్గీకరణ ముమ్మాటికి బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు మాలలను అణిచివేయడానికి ఆడుతున్న నాటక మన్నారు. పార్లమెంట్ ద్వారా చేయా ల్సిన ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ కుట్రలో భాగంగా అసెంబ్లీ ద్వారా తీర్మానం చేస్తూ మాలలకు పూర్తిస్థాయిలో అన్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుం టున్నారనారు. సుప్రీంకోర్టు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా మాలలను సామాజికంగా అనగదొక్కడానికి చూస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంలో మాలల కృషి ఎంతో ఉందన్నారు.ఇప్పటికైనా వర్గీకరణ సరైన పద్ధతిలో చేసి అందరికీ సమన్యాయం చేయాలని లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్ నాయకులు సిరిగిరి సుధాకర్, ఆసినిపర్తి ఏసుకుమార్, బత్తుల శ్రీనివాస్, నీరటి సురేష్ సంటి ప్రవీన్, గోంటి తిరుపతి, అశోక్, ఎడ్లరాజేందర్ ,గోంటి అంజయ్య, రవీందర్, కాపిల్ల రాజు, బత్తుల అశోక్ సంటి బాబు, వివిధ గ్రామాల మాల సంఘం సభ్యులు పాల్గున్నారు.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో దినసారి కూలి మృతి

ప్రభాతవార్త వీర్నపల్లి:



మండలంలోని రంగంపేట గ్రామంలో బుధవారం రోజు గుండె పోటుతో యువకుడు గడ్డం శ్రీనివాస్ 36 సం లు మృతి చెందాడు మృతుడు దేవరాజుకు భార్య శిరీష ఉన్నారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు ట్రాక్టరు లేబర్ పనికి వెళ్ళాడు ఛాతీలో నొప్పి రావడంతో వీర్నపల్లిలోని అర్ఎంపి డాక్టర్ దగ్గరకు వెళ్ళగా అప్పటికే పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి సిరిసిల్లలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ కు బైక్ పై వెళ్ళగా నొప్పి ఎక్కువ కావడంతో కరీంనగర్ లోని వన్ ప్రవేట్ హాస్పటల్ కూ తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడని తెలిపారు.ప్రతి రోజు దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు రెక్కడితే కానీ డొక్కడాని విరి కుటుంబన్ని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

### అనారోగ్య బాధితురాలికి రూ.2.50లక్షల ఎల్ఓసి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామానికి చెందిన బి.సుజాత అనే అనారోగ్య బాధితురాలికి 2.50లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ హైదరాబాద్‌లో నిమ్స్‌లో చేరగా, అత్యవసర చికిత్స కోసం సహాయం అందించాలని ప్రభుత్వం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 2.50లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌కు ఈ సందర్భంగా సుజాత, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### టీకా వికటించి పసికందు మృతి

**పీహెచ్ సీ ఎదుట బంధువుల ఆందోళన**

**కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకోలు**

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:



టీకా వికటించి నెల 15 రోజుల పసికందు మృతి చెందింది.ఈ ఘటన తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పసిపాప మృతి చెందడంతో తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కన్నీరు,మున్నీరుగా విలపిస్తున్నారు.మృతిచెందిన శిశువుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళనకు దిగారు.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన దాసరి రమేష్‌లలిత దంపతులకు ఆడ శిశువు జన్మించింది.చిన్నారికి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా ఇప్పించారు.గంట తర్వాత చిన్నారికి జ్వరం రావడంతో పసిపాపను సిరిసిల్ల ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో వైద్యుల పరీక్షించి అప్పటికే పాప చనిపోయిందని నిర్ధారించారు.దీంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.అనంతరం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని ఆస్పత్రి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.కలెక్టర్ వచ్చి పాప కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డు పై ధర్నాకు యత్నించిన బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు,పాప కుటుంబ సభ్యులను పోలీసులు స్టేషన్ కు తరలించారు.చిన్నారి మృతి తో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

### కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

మెట్‌పల్లి - ప్రభాతవార్త:

మెటుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ రాజేందర్, హోమ్ గార్డ్ అక్బరుద్దీన్ లు విది నిర్వహణలో ఉండగా బుధవారం పాత బస్టాండ్ వద్ద దాడికి పాల్పడిన పెద్దాపూర్ గ్రామానికి చెందిన షేక్ జమాల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.షేక్ జమాల్ రోడ్డు పై వాహనం నిలిపి ఉంచి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడంతో, వాహ్నన తీయమని చెప్పిన హోమ్ గార్డ్,విషయాన్ని అడిగిన కానిస్టేబుల్ పై దాడికి పాల్పడ్డాడని ఎస్ ఐ అన్నారు.

### మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన నిందితులు నలుగురిని బుధవారం కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఇన్ స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.పోలీసుల కథనం మేరకు.... కరీంనగర్ జిల్లా రామడుగు మండలము, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కర్ణ కంటి కర్ణ నరేష్, మానకొండూరు మండలము, వెల్ది గ్రామానికి చెందిన బాణాల శ్రావణ్,నల్లగొండ జిల్లా, బొప్పారం పోస్ట్ , కాసం గోడే గ్రామానికి చెందిన , కర్ని గౌరారపు కళ్యాణి ,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కర్నే సుమలత లు కలిసి కరీంనగర్ పద్మనగర్ ప్రాంతంలో 16 ఏళ్ళ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసినట్లు తెలిపారు.ఈ ఘటనలో పాల్గొన్న పై నలుగురు నిందితులను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు కోదాడ లో అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.ప్రధాన నిందితుడైన కర్ణ కంటి కర్ణ నరేష్ గతంలో మైనర్ వివాహానికి పాల్పడిన ఘటనలలో నేరచరిత్ర ఉన్నట్లు చెప్పారు.నిందితులు కుట్రపూరితంగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి కారులో అపహరించి, బలవంతంగా తీసుకెళ్ళి పెళ్లి చేసుకునే ప్రయత్నం చేసినట్లు తెలిపారు..దర్యాప్తు సమయంలో నిందితులు సాక్ష్యాలను తొలగించేందుకు వారి ఫోన్లు, సిమ్ కార్డులు ధ్వంసం చేసినట్లు తెలిసిందన్నారు.నిందితులపై క్రైమ్ నంబర్ 52/2025,సెక్షన్ 87 ప్రా/( 49, 75 బీ ఎన్ ఎస్ 12 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012 కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిందితులను న్యాయమూర్తి ముందు హాజరు పరచగా, రిమైండ్ విధించినట్లు తెలిపారు.. కరీంనగర్ టూ టౌన్ పోలీసులు తక్షణమే స్పందించి, సాంకేతిక ఆధారాలు, నిఘా వ్యవస్థ ను ఉపయోగించి ఎంతో శ్రమించి నిందితులను పలుప్రాంతాల్లో గుర్తించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం సాధ్యమైందన్నారు. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి నిందితుల ఆచూకి కనిపెట్టి అరెస్ట్ చేసినందుకు గాను టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. మైనర్ బాలికను క్షేమంగా తిరిగి అప్పగించినందుకు బాధితురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు.

### బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**-మండల విద్యాధికారి పావని**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రం లోని కేజీబీవీలో ముగిసిన “వాయిస్ ఫర్ గర్ల్స్“ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా హాజరైన మండల విద్యాధికారి మాట్లాడుతూ బాలికలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ముందుకెళ్లాలని అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత పది రోజుల నుండి నిర్వహించిన “వాయిస్ ఫర్ గర్ల్స్“ కార్యక్రమం బుధవారం రోజుతో ముగిసింది. విద్యార్థులు ప్రణాళిక ఎంచుకొని, భవిష్యత్తులో రాణించాలని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఇతరులకు సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. విద్యార్థులు వారి హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుజాత, సి ఆర్ టి లు, ఫీల్డ్ కోఆర్డినేటర్ సాహిత్య, కౌన్సిలర్స్ దీపిక, దేవిక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి

**గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు**

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో ప్రమాదవశాత్తు చేద బావిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానిక ఎస్సై ఉమా సాగర్ తెలిపిన కథనం మేరకు మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన మంత్రి శిరీష రంజిత్, దంపతుల కుమారుడు మంత్రి వేదాన్స్(18) నెలల బాలుడు, బుధవారం రోజున ఇంటి ఆవరణలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చేదబావిలో పడి మృతిచెందాడు , బాలుని తండ్రి రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.కాగా కళ్ళ ముందు తిరుగుతూ,ఆడుతూ ఉండే తన కుమారుడు మృతి చెందాడనే విషయాన్ని తట్టుకోలేక తల్లి తండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

### తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేముల కుర్తి గ్రామానికి చెందిన బోధస్ గంగాధర్ 15 సంవత్సరాలు అనునతడు స్కూల్ కి వెళ్లకుండా చెడు తిరుగుడు తిరుగుతున్నాడని అతని తల్లి బోధస్ రాజవ్వ స్కూలుకు వెళ్ళమని మందలించి ఆమె తన వ్యవసాయ పనులకు వెళ్ళగా, తల్లి మందలించిందని మనస్థాపం చెందిన గంగాధర్ ఇంట్లో ఎవరు లేని సమయంలో దూల హీరోనికి చీరతో ఉరివేసుకొని ఉండగా శబ్దం వినిపించిన మృతుని పిన్ని అయిన బోధస్ ఇంద్ర వెళ్లి చూసి చుట్టుపక్కల వారిని పిలిచి కొన ఊపిరితో ఉన్న గంగాధర్ ను హాస్పిటల్ కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించినాడని అతని తల్లి బోధస్ రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ, కుల గణనను ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కోరుట్ల, ప్రభాతవార్త:



గత ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు ఉద్యమిస్తున్న మాదిగల పోరాటాలు ఫలించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి కుల గణనను ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను ఆమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసిందని, బిసి కల గణన సర్వే ను కూడా ఆమోదం తెలుపుడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమని వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన పిలుపు బాగ పనిచేసిందని, దేశ వ్యాప్తంగా వర్గీకరణ అములు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈసమావేశంలో టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి శంకర్, షాహిద్ మహ్మద్ షేక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, అధికార ప్రతినిధి చిర్ర చందు, పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు పోగుల శేఖర్,గణేష్,రాజయ్య పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



## ఏలేటి నరేందర్ రెడ్డికి ఘన సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



పార్టీకోసం పార్టీ అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడే గొప్ప నాయకులు 2వ సారి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియామకం అయి న మండల ఇన్చార్జ్ ఏలేటి నరేందర్ రెడ్డిని మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలోపేతానికి కృషి చేస్తున్న నరేందర్ రెడ్డిని మరోసారి ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తోట శారదలింగారెడ్డి, గుగ్గిల తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, పంచరి విజయ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని తొంబరావుపేట గ్రామానికి చెందిన బి.ఆర్ సుదర్శన్ అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. అత్యవసర చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం నుండి 2 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ఎల్ ఓ సి మంజూరు చేయించారు. కాగా ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియూ చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునూర్ ప్రాథమి కోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు సంఘ బాధ్యతగా కుటుంబానికి ఆర్థికగా సహాయ అందించారు.బుధవారం ఒక లక్ష రూపాయల చెక్కును పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి లు గంగయ్య కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్, గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

-జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో పోలీసులు ప్రమాదాల నివారణకు హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మంగళవారం రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్సై తోపాటు బ్యాంకు ఉద్యోగి హెల్మెట్ లేకపోవడం తో మృతి చెందారు. ప్రతిరోజు హెల్మెట్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందుతూ ఉండడంతో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు. ట్రాఫిక్ పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ తప్పనిసరి వాడాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో తెలంగాణ పోలీసులు షీ టీం సైబర్ క్రైమ్ హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు గంజాయి నిర్మూలన ఆధునిక చట్టాలు మొదలగు అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరితా దేవి వైస్ ప్రిన్సిపాల్ నగేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్గో లాజిస్టిక్ సేవలపై అవగాహన ర్యాలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు సార్ ఆధ్వర్యంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీం తో కార్గో సేవల పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రతి షాప్ షాప్ కి కార్గో సేవలను వివరిస్తూ వారికి హోమ్ డెలివరీ పాంప్లెట్లను పంచుతూ ఆటో ద్వారా జగిత్యాల పట్టణంలో జగిత్యాల కొత్త బస్టాండ్ నుండి మొదలుకొని టవర్ సర్కిల్ జగిత్యాల పాత బస్టాండ్ మీదుగా మెయిన్ రోడ్డు నుండి కార్గో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోనే భాగంగా జగిత్యాల పట్టణం నుండి ఎక్కువ మొత్తంలో పార్సల్ బుక్ చేసిన కస్టమర్లని గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోగలరు.అలాగే హైదరాబాద్ జంట నగరాలలో హోమ్ డెలివరీ సదుపాయం ప్రవేశపెట్టబడింది. కావున ప్రతి ఒక్కరూ మీయొక్క పిల్లలకు ఉద్యోగస్తులకు పిండి వంటకాలు బియ్యం, ఇతరత్రా అన్ని రకాల వస్తువులను పంపించుకొని మా యొక్క సేవలను సద్వినియోగం చేసుకోగలరని తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ రీజియన్ మార్కెటింగ్ టీం మరియు కార్గో ఆఫీస్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు హమాలీలు కూడా పాల్గొనడం జరిగింది.

## కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటాం

నర్సింహులపేట,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాము ఎల్లవేళల అందుబాటులో ఉంటామని మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం అన్నారు.

## రాష్ట్ర బీడీ వర్కర్ ఫెడరేషన్ కమిటీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు ఎన్నిక పట్ల హర్షం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు ను ఏకగ్రీవంగా రాష్ట్ర ప్రతినిధులు రెండవసారి ఎంపిక చేయడం పట్ల బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 30, 31 న తెలంగాణ రాష్ట్ర వడియో వర్కర్స్ ఫెడరేషన్ రెండవ మహాసభలు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరిగిన సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన కార్మిక సంఘ నేత సుతారి రాములు ను రెండవసారి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక పట్ల బీడీ కార్మికులు ఘనంగా సన్మానించారు. గౌరవాధ్యక్షులుగా ఎండి. మోలానా, రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేవీ అనసూయ, శాంత, కూన గోదావరి, జిల్లా సహాయ కార్యదర్శులు గా బత్తిని సదానందం గౌడ్, ఎస్ భానుచందర్ , లక్ష్మణ్ కోశాధికారిగా ఎండి ముక్రం లతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన మండలాధ్యక్షుడు

భీమారం, ప్రభాతవార్త:

తెలంగాణా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్ని పురస్కరించుకుని బుధవారం రోజున బి.సి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదరాబాద్ లోని వారి నివాసాల్లో వేరువేరుగా మర్యాద పూర్వకంగా టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కలిశారు. నరేష్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ ఉమ్మడి మేడిపల్లి మండలానికి రూ. 2కోట్ల 44 లక్షలు సిఆర్ఆర్ (ఎస్సిసి) మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపానన్నారు.



# సైబర్ నేరాల, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృాక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష్యం గా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ జాగృాక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా బుధవారం సైబర్ భద్రత తో పాటు ప్రస్నుత ఫైల్‌ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్స్ అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# కన్న తల్లిని గెంటేసిన కొడుకు

### -ఆర్డీవోను ఆశ్రయించిన తల్లి
### -కేసు నమోదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కడుపున పుట్టిన పిల్లలే వృద్దాప్యంలో కన్నవారిని వదిలించుకుంటున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నర్సవ్వ( 80) అనే వృద్ధ తల్లిని ఆమె కట్టుకున్న స్వంత ఇంటి లో నుంచి నడిపి కొడుకు మల్లయ్య గెంటి వేశాడని సీనియర్ సిటీజేన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆశ్రయించింది. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆ వృద్ధురాలు ఏడుస్తూ విలేకరులతో తన గోడు వెళ్లబోసుకుంది. తనకు ముగ్గురు కొడుకు లుండగా మనిషికి మూడున్నర ఎకరాల భూములను పంచి ఇచ్చానని, చిన్న కొడుకు 9 ఏండ్ల కిందనే మరణించినాడని, పెద్దకొడుకు శంకర్, నడిపి కొడుకు మల్లయ్యలు తనను పోషించడము లేదని ,పైగా నడిపి కొడుకు మల్లయ్య తనను కొట్టి బలవంతంగా నా భర్త కట్టిన ఇంటి లో నుంచి వెళ్ళగొట్టాడని ,తన స్వంత ఇంటి లో నాకు నివాసం కల్పించాలని, నా ఇద్దరు కొడుకులు నన్ను పోషించేలా, వైద్య ఖర్చులు పెట్టేలా వృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను కోరింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి తఫజుల్ హుస్సేన్ కు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను వెంట తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేసింది.



ధీంతో ఆ వృద్ధ తల్లి ఫిర్యాదు పై వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి), సెక్షన్ 4 (1), సెక్షన్ 24 ల కింద కొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ సభ్యుడు వెల్ముల ప్రకాష్ రావు, సంరక్షణ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ, లు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాలను పరిశీలించిన కమిషనర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి భవనాలను మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ అధికారి సురేందర్ బుధవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు ప్రాజెక్టుల నుండి రెండేసి అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి ఎక్కడైతే పూర్తిగా శిథిలావస్థలో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను ఇతర భవనంలోకి మార్చాలని సూపర్వైజర్లకు మరియు సిడిపిఓ సూచనలను చేసారు పిల్లలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో తృతీయస్థానంలో నిలిచిన నిర్మలా హైస్కూల్ చిన్నారి ఆరూష్‌జైన్

గార్ల, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నిర్మలా హైస్కూల్‌కు చెందిన చిన్నారి అబాకస్ పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ జీన్సి తెలిపారు. ఈనెల2న ఆదివారం హైదరాబాద్‌లోని పిఎన్ఎం హైస్కూల్‌లో విశ్వమ్ ఎడ్యూటెక్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ మ్యాథ్స్ ఎ స్కిల్ కరిక్యులమ్ కంపెని విద్యార్థుల మేథస్సుపై నిర్వహించిన పోటీలో నిర్మలా హైస్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న గార్లకు చెందిన చిన్నారి కాలా ఆరూష్‌జైన్ పాల్గొంది. నిర్వహించిన రెండు విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో చిన్నారి ప్రతిభ కనబరిచి మూడవ స్థానం కైవసం చేసుకొని పాఠశాల, గార్లమండలాన్ని రాష్ట్రస్థాయిలో నిలిపినందుకు ఎంతో గర్వంగా ఉందని, హర్షిస్తు చిన్నారి ఆరూష్‌జైన్‌ను అభినందించారు. ఈసందర్భంగా ఉపాద్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు.

## క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించాలి

### ఎంఈఓ శ్రీనివాస్
### బేటి బచావో! బేటి పడావో!!
### కొడిమ్యాల మండల స్థాయి క్రీడా పోటీలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

బేటి బచావో బేటి పడావో కొడిమ్యాల మండల స్థాయి అండర్18 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాకారుల బాలికల ఎంపిక పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం రోజున ఎంఈఓ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలంలోని అన్ని పాఠశాలల్లో పాఠశాలల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకుని, నేడు కొడిమ్యాల మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణిలను ఎంఈఓ అభినందించారు. ఈ ఎంపిక పోటీలలో 6 జట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొడిమ్యాల, నాచుపల్లి, నమిలికొండ, కేజీబీవీ కొడిమ్యాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల, పాఠశాలల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. మండల స్థాయి పోటీలలో రాణించిన క్రీడాకారుణిలను జిల్లా స్థాయికి పంపించనున్నట్లు నిర్వాహకులు ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య తెలిపారు. కబడ్డీలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల, ద్వితీయ స్థానం ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల, ఖోఖో లో ఆదర్శ పాఠశాల కొడిమ్యాల ప్రథమ స్థానం, జెడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ద్వితీయ స్థానాలు సాధించాయి. వాలీబాల్ లో జడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ, ఆదర్శ పాఠశాల కొడిమ్యాల ద్వితీయ స్థానాలు సాధించాయి. 100 మీటర్ల రన్నింగ్ పోటీలో ప్రథమ ఎం. పల్లవి, ద్వితీయ ఐ. అఖిల, తృతీయ ఎం. ప్రవళికలు కొడిమ్యాల బాలికల పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, గంగజల, తిరుపతిరెడ్డి, అంజయ్య, సంపత్ కుమార్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## జిల్లా స్థాయిలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఏబీవీపీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల క్రీడా పోటీలలో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో విభాగంలో విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడ పోటీలలో 14 జట్లు పాల్గొనగా కొడిమ్యాల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో క్రీడల్లో విజయం సాధించినట్లు పాఠశాల పిడి అనూప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల జట్లకు విజేత కప్ లను ప్రిన్సిపల్ లావణ్య అందించారు. పిడి అనుప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని మునుముందు క్రీడల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కబడ్డీ కోచింగ్ పార్టీసిపేషన్ సెర్టిఫికెట్ల పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మిపూర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కబడ్డీ క్రీడాకారులకు కబడ్డీ కోచింగ్ పార్టీసిపేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ వి. చైతన్య లత జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి పి డి బి. గౌతమి ఎ మమత ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. చేతన్య లత మాట్లాడుతూ బాలికలు చదువు తో పాటు క్రీడల లో పాల్గొనాలని క్రీడల ద్వారా మనసికొస్తాహం బాగుంటుందని పాఠశాలో కబడ్డీ కోచింగ్ క్యాంపును ఉదయం సాయంత్రం క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రత్యేక కబడ్డీ కోచింగ్ ద్వారా బాలికలు ఆటలో మెరుగు పడ్డారని పి డి బి. గౌతమి తెలిపారు జగిత్యాల జిల్లా లో కబడ్డీ క్రీడను ప్రోత్సహించడానికే ప్రత్యేక కోచింగ్ క్యాంప్ లు నిర్వహిస్తున్నామని కబడ్డీ క్రీడ లో 10 రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు నిరంతరం ప్రాక్టీసు వల్లనే క్రీడాకారులు రాణిస్తారని పది రోజుల పాటు క్రీడాకారులు ప్రత్యేక శ్రద్ధ తో మేలుకువలు నేర్చుకున్నారని భవిష్యత్ లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి సి ఎం కప్ కబడ్డీ రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న ఎం. శ్రీజను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు

# ఆత్మ రక్షణకు కరాటే ముఖ్యం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎమ్ శ్రీ పథకం కింద కరాటే ఆత్మరక్షణ విద్య బాలికలకు మూడు నెలల శిక్షణ కాలంలో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ శిక్షణను పాఠశాల ఉపాద్యాయ బృందం సమక్షంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ మన ఇబ్రహీంపట్నంలో ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ నేర్పించడం ఎంతో గర్వకారణం, చదువుతో పాటు ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా వారి భవిష్యత్తులో స్పోర్ట్స్ పరంగా చాలా లాభాలు న్నాయని, వారి ఆత్మరక్షణకు, శారీరికంగా, మానసికంగాను ఎంతో తోడ్పడు తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టీ రాజు,



ఉపాధ్యాయ బృందం, కరాటే మాస్టర్లు పవన్ కళ్యాణ్, వంశీ నాయుడు, నవీన్ విశ్వతేజ, విశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సిఐకి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించిన నేపథ్యం లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం సిఐ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ ,టౌన్ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, సహాయ కార్యదర్శి ముక్క నరేష్ , బెజ్జరపు మురళి, మధు, రాంగోపాల్,వివేక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## చౌలమద్దిలో పశువైద్య శిబిరం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని మెట్టుపల్లి మండల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.బక్కయ్య బుధవారం ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్లు డాక్టర్ శకారం,డాక్టర్ అంబిక డాక్టర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో 7 ఆవులు, 32 గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణి, అలాగే గొర్రెలు,మేకలలో పోచమ్మ వ్యాది నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ డి.హిమజ, డాక్టర్ జి.అశోక్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆర్.సురేష్, కళాశాల విద్యార్థులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### -మాలమహానాడు

నెల్లికుదురు,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉభయసభల్లో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేఖిస్తూ,నిరసనగా బుధవారం మండల మాలమహానాడు ఆధ్వర్యంలో స్దానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వ దిష్టిబొమ్మను మాల మహానాడు మండల ఆద్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో దగ్గం చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అద్యక్షులు మహేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దుచేసి దళితుల ఐక్యతో కోసం 20% రిజర్వేషన్ పెంచాలని కేంద్రరాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అసంఘం జిల్లా కార్యదర్శి డి యాకయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి యాకాంతం,మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని బార్ కౌన్సిల్ కు వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త:



తెలంగాణ ఫెడరేషన్ అడ్వకేట్ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని న్యాయవాదుల సంఘాల అధ్యక్షులతో బుధవారం హైదరాబాద్ లో సమావేశమై రాష్ట్ర బార్ కౌన్సిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా న్యాయవాదులకు సంబంధించిన సమస్యల పైన, జూనియర్ న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ స్కీంను వర్తింపజేయాలని , హెల్త్ కార్డు స్కీం రూ. 2 లక్షల రూపాయల నుండి పదిలక్షల రూపాయల వరకు పెంచాలని , తల్లిదండ్రులను కూడా ఈ పథకం లో చేర్చాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును వెంటనే అమలు చేయాలని , న్యాయవాది మరణిస్తే 6 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు ఇవ్వాలని, న్యాయవాదుల సంఘం కార్యవర్గం మరో సంవత్సరం పొడగించాలని కోరుతూ వినతి పత్రాన్ని బార్ కౌన్సిల్ కార్యదర్శి నాగలక్ష్మి, బార్ కౌన్సిల్ సభ్యులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫెడరేషన్ న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధి వెలుముల వినయ్ ,మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పలువురు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## గురువుల పాత్ర వెలకట్టలేనిది

### -మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త:



సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డిని బుధవారం సన్మానించారు. ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ కు సిఐ నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపి, సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. తాను ఉన్నత స్థితిలో ఉన్నానంటే,ప్రతిష్టాత్మకమైన అవార్డుకు అందుకుంటున్నానంటే దానికి ఎంతో మంది మీ లాంటి గురువులే కారణమని,గురువుల సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని,సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మార్కుఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కఫెడ్ అధికారి రామకృష్ణ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటను నాణ్యత ప్రమాణాలకు లోబడి మార్కెట్ యార్డ్ కు తేమశాతం 12 కు మించకుండా తీసుకువచ్చి కందులకు ప్రభుత్వ మద్దతు ధర రూపాయలు 7550 / పొందగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నీరటి సురేందర్, సహకార సంఘం కార్యదర్శి మంత్రి సతీష్ కుమార్, సిబ్బంది రాంప్రసాద్, దినేష్, రాజేష్, అర్జున్, సాయికుమార్ పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేట మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ముత్యంపేట మండల ప్రాథమిక పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ముత్యంపేట పాఠశాల తరఫున క్యాలెండర్ చేయించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు గంగాధరను అభినందించారు. ఈక్యాలెండర్ ఆవిష్కరణలో పాఠశాల విద్యార్థులతో పాటు సి ఆర్ పి తెడ్డు దేవరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్మోహన్ పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని భరతమాత కూడలిలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాట్ల బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి మాదిగ ప్రజలందరూ సంకన డప్పు వేసుకొని హైదరాబాద్ తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపల్లి రాజం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, ఎర్ర రాజు, మాట్ల సోమయ్య ,మాట్ల శ్రీనివాస్, బొప్పారపు శంకర్,సుద్దపల్లి మల్లయ్య, కాశవత్తుల గంగారం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే కేంద్ర బడ్జెట్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు .బుధవారం ప్రధాని మోదీ , కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ,బండి సంజయ్ చిత్ర పటాలకు మండల కేంద్రములో క్షీరాభిషేకం చేశారు . బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయన్నారు . అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారని సూచించారు . ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచి మినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి హరీష్, కొలనూరు ముత్తవ్వ, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల నాయకులు లంకోజు చంద్రం, చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి , అమ్ముల అశోక్ మరియు భూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి, పిల్లి గోపి, చక్రాల కార్తీక్, పయ్యావుల బాలయ్య, పినికాసి అనిల్, దండ్ల సురేష్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేయాలి

### -రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రెడ్డి సంఘ మండల అధ్యక్షుడు ఏసి రెడ్డి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు తీన్మార్ మల్లన్న పై ఎస్సై రామ్మోహన్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న రెడ్డి ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మల్లన్నను శాసనమండలి నుండి తొలగించి, తెలంగాణ నుండి బహిష్కరించి వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఎడమల బాల్రెడ్డి,ఎగుమామిడి కృష్ణారెడ్డి,ఆసాని సత్యనారాయణ రెడ్డి,రాగి పల్లి కృష్ణారెడ్డి,ఎడమల తిరుమల్ రెడ్డి,హనుమంత రెడ్డి, కిష్టారెడ్డి తదితరులున్నారు..

## ఓటర్ల జాబితాపై సమావేశం

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ల జాబితా పై ఎంపిడిఓ లక్ష్మీనారాయణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా తుది ఓటర్ల జాబితా పై మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రవీణ్ జే టోనీ,గజాభింకార్ రాజన్న,రామచంద్రం,శ్రీధర్ రావు,సూపరెడెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా గోనె ఎల్లప్ప

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు గోనె ఎల్లప్ప నియామకం. రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ పద్మశాలి సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. ఉపాధ్యక్షునిగా నియమాకానికి సహకరించిన కృతజ్ఞతలు తెలియజేశారు

## రెడ్డి కులస్తులకు క్షమాపణ చెప్పాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట :



రెడ్డి కులస్తుల పై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రెడ్డి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి .లేని పక్షంలో రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని డిమాండ్ చేశారు .ఒక కులాన్నే లక్ష్యంగా చేసుకుని విమర్శించడం సరికాదన్నారు . ఎప్పటికైనా విమర్శలు మానుకో కుంటే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు . ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, వడ్డిక అనిల్ రెడ్డి, కరివేదా కరుణాకర్ రెడ్డి, అన్నాడి నరేందర్ రెడ్డి, భూంపల్లి రవీందర్ రెడ్డి, కోరెం నారాయణరెడ్డి, భూంపల్లి సాంబ రెడ్డి, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, నారెడ్డి మహేందర్ రెడ్డి, తూముకుంట తిరుపతిరెడ్డి, చెరుకు మల్లారెడ్డి, పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి, పాశం రవీందర్ రెడ్డి, కట్ట నరసింహారెడ్డి పలు గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చింతపండు నవీన్‌పై చర్యలు తీసుకోవాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో రెడ్డి సంఘం మండల సభ్యులు బుధవారం ఫిర్యాదు చేశారు. చిల్లర రాజకీయాల కోసం రెడ్డిలపై నోరు పారేసుకోవడం సరైంది కాదని, రెడ్డిలపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని, తీవ్రమైన చర్య ఉంటుందని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ మేకల ప్రభాకర్ రెడ్డి, నాయకులు కస్తూరి రాజేందర్, రాస రవీందర్ రెడ్డి, భగవంతు రెడ్డి, కస్తూరి తిరుపతి రెడ్డి, కస్తూరి మధూకర్ రెడ్డి, కస్తూరి దశరథ్ రెడ్డి, కస్తూరి అనిల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు రాఘవ రెడ్డి తదితరులున్నారు.

# సిరిసిల్ల వార్త

## బిసి ప్రజలంతా ఒక్కటై హక్కుల సాధన కోసం కృషి చేయాలి

### -మండల అధ్యక్షులు పర్మాల మల్లేష్ యాదవ్

ప్రభాత వార్త వీర్నపల్లి:



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం ముఖ్యతిథిగా వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం మాట్లాడుతూ బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య ,ఉద్యోగ,రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటికి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. మన పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మారవేణి మహేష్, వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దయ్యాల అంజి,ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జోగిని పెల్లి మల్లేశం, కార్యదర్శి మాడుగుల చిన్న లింబాద్రి, భూత ప్రశాంత్, కోశాధికారి బోడ చిన్న వెంకటి, అడవిపదిర కోశాధికారి వెలుగు మహేష్, కార్యవర్గ సభ్యులు దేశరాజు సత్తయ్య, తిరుపతి, బండారి మహేష్,గొడుగు సతీష్, సుంకరి దేవరాజు,సాట్ల దేవరాజు,నీలం సాగర్,బోడ ప్రవీణ్, భూత హరీష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి గ్రామ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా రంగు అంజయ్య గెలుపొందారు.ఉపాధ్యక్షుడుగా రెడ్డి ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగు రాములు,కోశాధికారిగా కోడి రాజలింగం,సహాయ కార్యదర్శిగా కొంగరి మల్లేశం లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులుగా ఎడ్మమల హనుమంత రెడ్డి,తిరున హరి భానుమూర్తి లు వ్యవహరించారు.ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంక్షేమ సంఘం పాలకవర్గాన్ని మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ ఆమోదంపై నాయకుల హర్షం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

ఏ బి సి డి వర్గీకరణ పై రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని పలువురు నాయకులు పేర్కొన్నారు . మండల కేంద్రములో ఉన్న అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి , మాజీ సర్పంచ్ చల్ల నారాయణ , ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్, సురేష్, అంతగిరి,రజినీకాంత్, శంకర్ ,ఆంజనేయులు, బాబు, సోషల్ మీడియా కన్వీనర్ బెజ్జంకి శ్రీను దయాసాగర్ రెడ్డి సురేందర్ రెడ్డి, భూమయ్య కరివేద కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సై అంటున్న యువత...!

**-గ్రామాల్లో ప్రశ్నించే గొంతు గా మారుతున్న యువకులు..**
**-స్థానిక సంస్థలు ఎన్నికల్లో యువత ప్రభావం ఉండే అవకాశం..?**
**-యువకులే నాయకులుగా మారుతారా రాబోయే ఎలక్షన్లలో?**

ప్రభాత వార్త బీర్పూర్:






జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మార్పు తీసుకొస్తామని చెప్తున్న యువకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మేము సైతం అంటూ పోటీలో నిలబడటానికి ఎదురు చూస్తుందా మంటున్న యువకులు. ఇప్పటినుండి గ్రామాలలో ప్రశ్నించే గొంతుగా మారుతూ అధికారులను మాజీ నాయకులను ప్రశ్నిస్తూ ప్రజలలో ఉంటున్న యువత. వివరాల్లోకి వెళితే బీర్పూర్ మండలంలో అన్ని గ్రామాలలో గత కొన్ని రోజులుగా యువకులు ప్రశ్నించే గొంతుక గా మారుతూ ప్రజల వైపు నిలబడుతున్నా మనీ తెలుపుతున్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ప్రజలకు ఆర్టీఐ చట్టం గురించి నిధుల దుర్వినియోగం గురించి నిధుల వివరాలు ఎలా తెలుసుకోవాలో వివరాల గురించి అవగాహన కలిగిస్తూ ప్రజల అభిమానం చురగొంటున్నారు. మండలంలో ఏర్పాటైన యువశక్తి వెల్ఫేర్ సొసైటీ, యువ చైతన్య యూత్ గ్రామ యువసేన గ్రామ అభివృద్ధి యూత్ లో పేర్లతో యువకులు అద్భుతమైన మార్పుతో జనాలలో చట్టాల గురించి అవగాహన కలిగించారు. ప్రస్తుత కాలంలో యువకులే గ్రామాల మూల స్తంభాలని ప్రతి ఒక్క యువకుడు రాజకీయ నాయకుడిగా ఎదగాలని భావిస్తున్నట్టు నేటి యువకులు తెలుపుతున్నారు. రాజకీయాలంటే అధికారం కోసమే కాదని ప్రజాసేవాని ప్రజాసేవని ప్రజలలో ఉంటూ సామాజిక కోణంలో వారికి సేవ చేస్తూ ఎవరి నుండి ఏమి ఆశించకుండా సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని యువకులు తెలుపుతున్నారు. మండలంలో పెద్ద మార్పు కారణమైన యువశక్తి యూత్ వెల్ఫేర్ సొసైటీ మార్గదర్శకంగా ప్రతి గ్రామంలోనూ యువకులు యువజన సంఘాలు ఏర్పాటు చేసుకొని గ్రామాలలో రాజకీయ నాయకులు ప్రశ్నిస్తూ పెద్ద మార్పుగా మారిపోయారు. ఈ మార్పు పైన యువకులను ఆరా తీస్తే భవిష్యత్తులో ప్రతి గ్రామంలో యువజన సంఘాల ద్వారా యువకులే నాయకులు సామాజిక సేవలో పాలుపంచుకోవాలనుకునే యువకులంతా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలనే ఉత్సాహంతో ఉన్నారని కచ్చితంగా మండలంలో యువత పెద్ద మార్పుగా మారి సంచలనం సృష్టించబోతుందని యువజన సంఘాల యువకులు తెలియజేస్తున్నారు. ఒక్కరితోనే మొదలుపెట్టిన సామాజిక సేవ ప్రతి గ్రామంలోనూ యువశక్తి సంఘాలుగా ఏర్పడి ప్రశ్నించే తత్వం యువతలో రావడానికి తోడ్పడిందని ప్రశ్నించే గొంతుకగా యువత ఎల్లప్పుడూ ముందు ఉండాలని అదే లక్ష్యంగా యువకులు పనిచేయాలని సామాజిక సేవనే దైవకార్యంగా భావించి చేస్తే గ్రామాలలో అభివృద్ధి అంచలంచెలుగా ఉంటుందని అలాంటి మార్పు యువత నుండి ఆశిస్తున్నామని యువతే ఇక మార్పుకు నాంది కాబోతుందని స్థానిక సంస్థలతో ఆ మార్పు ప్రభావం ఉండబోతుందని బీర్పూర్ మండల యువకులు తెలుపుతున్నారు. రిజర్వేషన్ ఏది వచ్చిన ఎలాంటిదొచ్చినా చదువుకున్న యువత అన్ని గ్రామాలలో ఉన్నారని రాజకీయాలను శాసించడానికి యువకులు అంతా సిద్ధంగా ఉన్నమనీ గతంలో మాదిరి కాకుండా బీర్పూర్ మండలంలో గణనీయమైన మార్పుతో ముందుకు కదులుతున్నామని ఎలక్షన్ నోటిఫికేషన్ రావడం ఆలస్యం యువత తమ సత్తా చూపడానికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటినుండే ప్రజలలో మమేకమై ఉన్నారని జీరో బడ్జెట్ పొలిటిక్స్ ధ్యేయంగా అన్ని గ్రామాలలో పోటీ చేయబోతున్నామని యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని యువకులే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాదులుగా మారాలని అందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని బీర్పూర్ మండల యువజన సంఘాల యువకులు ఉత్సాహంగా స్థానిక సంస్థల ఎలక్షన్ కోసం ఎదురుచూస్తూ సిద్ధంగా ఉన్నట్టు తెలియజేస్తున్నారు.

# విటమిన్ల తోటలకు కేరాఫ్ సర్కారు బడులు



చిగురు మామిడి,ప్రభాత వార్త:

విటమిన్ల తోటలకు కేరాఫ్ అడ్రస్ గా చిగురుమామిడి మండలంలోని పలు సర్కారు బడులు ఆదర్శంగా నిలుస్తున్నాయి. మండలం లోని సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమామిడి, ఇందుర్తి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెన్యా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఆకుకూర, ఇతర కూరగాయల విత్తనాలను ఆయా పాఠశాలలో పెంచి నాణ్యమైన కూరగాయలను పండిస్తున్నారు. అలా పండిన నాణ్యమైన కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వండి విద్యార్థులకు అందిస్తున్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కూడా ఇస్తున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు కిచెన్ గార్డెన్ పేరును విటమిన్ గార్డెన్ గా నామకరణం చేశారు. పాఠశాల ఆవరణం లో పండిస్తున్న పంటలు మండలంలోని ఆయా పాఠశాలలో ఆకుకూరలను, ఇతర కూరగాయలను, కొత్తిమీర, మెంతి, టమాటా, వంకాయ, మిర్చి వంటి విత్తనాలు సేంద్రీయ పద్ధతిలో సాగు చేసి పెంచుతున్నారు. విద్యార్థులు ఇష్టంతో వంతుల వారిగా నీటి సరఫరా, కలుపు తీయడం పనులు చేపడుతున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు జీవశాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు సహకరిస్తున్నారు. ఇలాంటి కూరగాయల సాగు వలన పోషకాల గురించి విద్యార్థులకు తెలుస్తుందని మండల విద్యాధికారి వి పావని అన్నారు. విద్యార్థులకు పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. శాస్త్రీయంగా ఆకుకూరల, కూరగాయల నుంచి పోషకాలు ఎలా అందుతాయో వారు ప్రత్యక్షంగా తెలుసుకుంటారు. ఏ కూరగాయలు తీసుకుంటే ఏయే విటమిన్ లు లభిస్తాయో విద్యార్థులకు అర్థమవుతుంది. అలాగే మట్టిలో ఉన్నటువంటి పీహెచ్ వాల్యూ ను విద్యార్థులు తెలుసుకుంటారని వారు అన్నారు. కార్యక్రమం లో ఇందుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో మేనేజర్ సునీతకు ఎండీ సజ్జనార్ సన్మానం

సీపీఆర్ చేసి మహిళా ఆరోగ్యం కాపాడిన డీఎం జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతను ఆర్టీసీ ఎండి సజ్జనార్ అభినందించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ లో ఇటీవల మహిళా ప్రయాణికురాలికి ఆరోగ్యం బాగాలేనందువల్ల ఆమెకు డీఎం సునీత సత్వరం సిపిఆర్ చేసి ఆసుపత్రికి పంపించి జీవితాన్ని కాపాడారు. మహిళా ఆరోగ్యాన్ని కాపాడి డీఎం చేసిన సేవలకు గాను ఆర్టీసి సంస్థ ఎండి సజ్జనార్ బుధవారం హైదారాబాద్ బస్ భవన్ సునీతకు అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో ఉద్యోగులు కవిత, ఎస్టీఐ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది బి ఆర్ రావు తదితరులు డిపో మేనేజర్ సునీత అభినందనలు తెలిపారు.



## ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బీ.ఎస్. లత బుధవారం పరిశీలించారు. ఈ నెల 27 న జరగబోయే మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యా యుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియని నిర్వహించేందుకు గాను తగిన ఏర్పాట్ల కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఎంపిక చేసిన 225, 226, 227, 228 నాలుగు పట్టభద్రుల పోలింగ్ స్టేషన్ లని , 142 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్ ని సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కిషన్ , గిర్ధావర్ రాజేందర్ రావు ఉన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



బుధవారం రోజున జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, ఎలక్షన్ సూపర్డెంట్ హకీం, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి బిఫాం అందజేత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి బీఫామ్ ను బుధవారం రోజున హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మూడవరోజు ఒక్క నామినేషన్ దాఖలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బుధవారం ఒక్క నామినేషన్ దాఖలు అయింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడకు చెందిన గవ్వల శ్రీకాంత్ నామినేషన్ వేశారు. అభ్యర్థి నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ స్వీకరించారు. మొత్తంగా బుధవారం వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నలుగురు, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది నామినేషన్స్ వేశారు.



# రూ.3.53 కోట్ల ఎల్వోసీలు అందజేత



## మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ , ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించే ఎల్వోసీలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన వి.శంకరవ్వ వెన్నుముక సమస్యతో అనారోగ్యంతో బాధపడుతుంది. బాధిత మహిళకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్టాటిస్టిక్స్ (నిమ్స్)లో ట్రాన్స్ఫోమినల్ లంబార్ ఇంటర్‌బాడీ ఫ్యూజన్ (టీఎల్ఐఎఫ్) శస్త్రచికిత్స చేయించుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండున్నర లక్షల రూపాయల ఎల్వోసీని చెక్కును శంకరవ్వ కుటుంబ సభ్యులకు బుధవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో 114 మందికి రూ. 3,53,83,000 రూపాయల ఎల్వోసీలు లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రి వైద్యం, శస్త్రచికిత్సలు తప్పనిసరి అయినప్పుడు ప్రజలు సర్కార్ సాయం కోసం ముఖ్యమంత్రికి సిఫారసు చేయగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గ ప్రజలకు ఎల్వోసీల ద్వారా 114 మందికి కుటుంబాలకు ఆర్థికంగా అండగా ప్రభుత్వం



నిలిచిందన్నారు. సిఫారసు చేసిన వారందరికీ సత్వరమే ఎల్వోసీలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేశామని పేర్కొన్నారు. ఎల్వోసీ లు అందుకున్న వారు సదరు లేఖను నిమ్స్ డైరెక్టర్ కు అందించి వెంటనే చికిత్సలు పొందడమే కాకుండా అవసరమైన శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. ఇందుకు రోగులు నయాపైసా చెల్లించాల్సిన అవసరం ఉండదని, ఆ బిల్లలను ప్రభుత్వమే చెల్లిస్తుందని డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. బిల్లులు చెల్లించలేని నిరుపేదలకు ప్రభుత్వం ఎల్వోసీల రూపేణ అందించే సాయం వరం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కోతుల దాడిలో మహిళకు గాయాలైనట్లు, గ్రామస్తులు తెలిపారు. మొలంగూర్ గ్రామానికి చెందిన, వెనగంటి భూలక్ష్మి (60) బుధవారం తన ఇంటి ముందు పనులు చేస్తుండగా నాలుగు కోతులు ఆమెపై పడి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే కుటుంబ సభ్యులు చూసి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమోళి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా దళిత బిడ్డలు అంతా కలిసి స్వీట్ పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గొడిశాల రాజ కొమురయ్య మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరెపల్లి తిరుపతి నాయకులు కీసర సంపత్ కనుకుంట్ల శంకర్ కనుకుట్ల సాగర్ శనిగరపు అంజి మేకల సుభాష్, దుర్గం సంపత్, దేవునూర్ కిష్టయ్య, మోరే పోచయ్య, ఆరెపల్లి ఓదెలు, మోరే సుదర్శన్, సురేష్, కనకం హరీష్,బొజ్జ కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూర్ సదానందం, పురేల ప్రశాంత్, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, సముద్రాల లక్ష్మయ్య వీరయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ సంబరాలు

**మానకొండూర్,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడం పట్ల మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో వర్గీకరణ పట్ల ఆమోదం తెలపడం మాదిగ జాతి బిడ్డలకు వరం లాంటిది అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల జాతి బిడ్డలంతా ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు కోండ్ర సురేష్, కాంగ్రెస్ నాయకులు చలిగంటి సంపత్, జీడి శ్యాంసుందర్, చలిగంటి ఓదెలు, కనకం కుమార్, రాపాక సుభాష్, కొండ్ర రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చింతపండు నవీన్‌పై రెడ్డి ఐక్యవేదిక ఫిర్యాదు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు బుధవారం కరీంనగర్ అడిషనల్ డిసిపికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో మూడు రోజుల క్రితం వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ గర్జన పేరిట నిర్వహించిన సభలో రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడారని వారు ఆరోపించారు. గత కొంతకాలంగా టీవీ కార్యక్రమాల్లో సామాజిక మాధ్యమాల్లో పలు సమావేశాల్లో రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారాన్నారు. గ్రామాలలో అన్ని కులాలలో ఎలాంటి తారతమ్యం లేకుండా కలిసిమెలిసి జీవించే ప్రజల మధ్య తన రాజకీయ లబ్ధి కోసం అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై చట్ట ప్కారంగా చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రికులపెల్లి రవీందర్ రెడ్డి, ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ రెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి,, సంయుక్త కార్యదర్శి దారం జగన్నాథ రెడ్డి, రెడ్డి సంఘం నాయకుడు సామా బల్ రెడ్డి, బేతి మహేందర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ప్రసన్న కుమార్ రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, సాగర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జలపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మాదిగ ఎమ్మెల్యేల ఘన నివాళి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ శాసనమండలి, శాసనసభ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ లో డా.బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మాదిగ ఎమ్మెల్యేలతో కలిసి మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన మాటకు కట్టుబడి, శాసనసభలో ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని మాదిగ జాతి బిడ్డలంతా ఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామెల్ తదితరులు పాల్గొన్నారు



## మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ పరిధిలోని ఎల్ఎండి మిషన్ భగీరథ సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపథ్యంలో రెండు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ రాంకుమార్ బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఎల్ఎండి రిజర్వాయర్ నుంచి మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సరఫరా జరుగుతున్న నీటి సరఫరా రెండు రోజులపాటు నిలిపివేస్తున్నామన్నారు వేసవి నీ దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా సబ్ స్టేషన్ మరమ్మతులు చేపట్టి ప్రజలకు నిరంతరంగా మంచినీటిని అందించే ఉద్దేశంతో నిలిపివేస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా,కార్మిక వ్యతిరేకమైంది

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త): ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేకమైందని ఆయా సంఘాల నాయకులు విమర్శించారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట బడ్జెట్ బిల్లులను దగ్ధం చేశారు. అనంతరం సంయుక్త కిసాన్ మోర్చ ఎస్కెయం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షతన ఏఐపికేయు రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్న చంద్రన్న, ఏఐకేయు రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, సిఐటియు జిల్లా



ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న, బికెయు జిల్లా కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, టియుసిఐ జిల్లా కార్యదర్శి బిల్లకంటి సూర్యం, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మధార్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ రైతుకార్మిక ప్రజా వ్యతిరేక బిల్లుగా ఉందని మండిపడ్డారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని చిన్నచూపుగా చూసిందన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడి కేంద్ర బడ్జెట్‌ను పునసమీక్షించి వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె తాజ్‌పాషా, ముంజంపల్లి వీరన్న, గునిగంటి రాజన్న, యాకయ్య, సమ్మెట రాజమౌళి, సత్యం, భాస్కర్‌రెడ్డి, బాబు, రామ్మూర్తి, వెంకన్న, జబ్బార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వ ప్రపంచాన్ని సృష్టించాలి

బయ్యారం,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త):



లింగ సమానత్వ ప్రపంచాన్ని సృష్టించాలని మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కోటయ్య అన్నారు. బుధవారం ఎన్జీవో వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ యుక్త వయసు అనేది వారి జీవితంలో అత్యంత గందరగోళంగా ఉంటుందని, కష్టతరమైన సమయంలో వారు సవాళ్లను, మార్పులను ఎదుర్కొవడానికి అబ్బాయిలకు క్లిష్టతరమైన సమాచారం ఉండదని అందువల్ల సంవత్సరానికి రెండు సార్లు కార్యాచరణ ఆధారిత విద్యా శిబిరాలను నిర్వహించడం ద్వారా కౌమార దశలో ఉన్న అబ్బాయిలకు కూడా సమాచారాన్ని అందిస్తుంటుందని అన్నారు. గత దశాబ్దంలో వాయిస్ ఫర్ గర్ల్స్ భారతదేశంలో 2,70,000వేల మంది కౌమార దశకు చేరుకుందన్నారు. మొదటి దశ శిబిరాన్ని ఓంకార్ మినియర్(ఎప్సి), మనోజ్‌కుమార్(సిసి)ల ఆధ్వర్యంలో శిబిరం మొదటి దశలో అబ్బాయిలు తమ గురించి, వారి శరీరాలు, పరిసరాలు, ఆరోగ్యకరమైన సంబంధాలు, విద్య, లింగం తదితర అంశాల గురించి నేర్చుకున్నారన్నారు.

## కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలకు వరం

మరిపెడ,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ తెలంగాణ ప్రజలకు వరం అని బిజెపి మండల అధ్యక్షుడు కట్టొజు గంగాధర్ అన్నారు. బుధవారం ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనికులకు అనుకూలంగా కాకుండా పేద ప్రజలు అభివృద్ధి చెందే విధంగా ఆర్థిక మంత్రి బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థలో మూడవ స్థానంలో ఉందన్నారు. కిసాన్ కార్డు కలిగిన రైతులకు ఐదు లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. లక్ష రూపాయలు పొందే ఉద్యోగులకు ఎలాంటి టాక్సు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. టీవి, మొబైల్ ధరలను తగ్గించాలని గుర్తుచేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి మండల నాయకులు ఏకమై సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రమేష్, రాములు, సాయికుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త):



ఎమ్మార్పిఎస్ మరిపెడ పట్టణ నూతన కమిటీని మండల కన్వీనర్ ఎడెల్లి పరుశురాములు, ఐనాల వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పిఎస్ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, ఉపాధ్యక్షులు సోమారపు రమేష్, కార్యదర్శిగా బాషిపంగు సునిల్, కోశాధికారిగా వెంకటేష్, సమాయ కార్యదర్శిగా జినక సతీష్, సహాయ కోశాధికారిగా విజయ్, ప్రచార కార్యదర్శిగా గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప కులాలను కలుపుకొని పనిచేస్తామని, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, మాదిగ జాతి అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేస్తామని అన్నారు. మాదిగలకు అన్యాయం జరిగితే ముందుండి పోరాడుతామన్నారు. ఎబిసిడి వర్గీకరణ జరిగేంత వరకు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ముందుండి నడువాలని కోరారు. ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు- వేయి గొంతుకలు కార్యక్రమాన్ని ప్రతి మాదిగ జాతి బిడ్డ డబ్బు సంకనేసుకొని నగరం నడిబొడ్డులోకి వచ్చి మాదిగజాతి బిడ్డలు తండోపతండాలుగా వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేష్, పాలేపాక ప్రవీణ్, రవీందర్, సైదులు, కాటయ్య, రవికాంత్, లక్ష్మయ్య, శ్రీరాములు, శ్రీను, ఇద్దయ్య, రవి, సత్యనారాయణ, సురేష్, కృష్ణ, రంజిత్, హరీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలి

మరిపెడ,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త): విద్యుత్ వినియోగదారులు విద్యుత్ వలన జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డి.ఈ మధుసూదన్ తెలిపారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో విద్యుత్ వినియోగంపై ఏఈ పావని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవాలని, ఆటో స్టాటర్ల ఓల్టేజ్‌లో హెచ్చు తగ్గుల వలన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇండ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోకుండా ఉండేందుకు ఇండ్లలో ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో ఎస్.ఈ సురేష్, ఏడి అజయ్, ఏఈ నవ్య, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ పరీక్షలకై ఉచిత శిక్షణ

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త): ఆర్‌బిఐ, ఎస్ఎస్‌సి బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపివి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని, వారి తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలు మించకూడదన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14వరకు ఉంటుందని 15 నుండి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2571192, 040-24071178నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## వలిగొండ-భద్రాచలం జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త):



వలిగొండ-భద్రాచలం జాతీయ రహదారి అలైన్‌మెంట్‌ను మార్చాలని బుధవారం భూనిర్వాసిత గిరిజన రైతులు స్థానిక సలార్‌తండా రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణానికి రెవెన్యూ అధికారులు పోలీసు బలగాలతో సర్వే చేసేందుకు సలార్‌తండాకు రాగా విషయం తెలుసుకున్న గిరిజన రైతులు అక్కడకు చేరుకొని బలవంతంగా భూములు లాక్కొవద్దంటూ సర్వేను అడ్డుకొని రహదారిపై రాస్తారోకో, ఆందోళన చెపట్టారు. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. తమ జీవనాధారమైన భూములను బలవంతంగా లాక్కొవద్దంటూ తమ భూములను వదులుకునే ప్రసక్తే లేదని, గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం జాతీయ రహదారి నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా రైతు సుభాషిణి, గిరిజన రైతు కళ్యాణ్‌తో పాటు మరికొంతమంది రైతులు ఉన్నారు.

## ఎస్టీ వర్గీకరణ చేపట్టాలి

బయ్యారం,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త):



ఎస్టీ వర్గీకరణ చేపట్టా లని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకటర త్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్టీ వర్గీకరణ తీరుగా రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వట్టం ఉపేందర్, కన్నయ్య, శివకుమార్, చీమల గోపాల్, వెంకన్న, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం మండల కమిటీలో మార్పులు చేశారు. మండల అధ్యక్షులుగా అల్లెం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తోలెం మురళి, ఉపాధ్యక్షులుగా మల్సూర్, విక్రమ్ లను ఎన్నుకున్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కురవి,ఫిబ్రవరి5,(ప్రభాతవార్త): మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనుకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యవతిరాథోడ్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా పార్టీ జిల్లా నాయకులు బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ బజ్జూరి జ్యోష్ణవెంకట్ రెడ్డిల చేతుల మీదుగా బుధవారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, కృష్ణ, శ్రీనివాస్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగిపల్లిలో కళాకారులకు డప్పులు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో మాదిగ డప్పు కళాకారులకు మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నేత వాల అంజిత్ రావు బుధవారం డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా వాల అంజి రావు మాట్లాడుతూ.. గ్రామంలోని డప్పు కళాకారులకు ప్రోత్సాహంగా డప్పులను అందజేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామంలోని మాదిగ కళాకారులకు 15 మందికి డప్పు ల ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, మాసం రామకృష్ణ, ముక్కెర సతీష్, కాంగ్రెస్ నాయకులు, దళితులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా 108 స్టార్ ఈఎంటీ అవార్డు గ్రహీత బండ ఉపేందర్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడిగా (ఈఎంటి) పనిచేస్తున్న బండ ఉపేందర్ తన అత్యుత్తమ సేవలకు 108 స్టార్ ఈఎంటి అవార్డును అందుకున్నారు. ఇట్టి అవార్డును ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, హన్మకొండ జిల్లా మేనేజర్ లక్ష్మణ్ చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి 108 స్టార్ ఈఎంటి అవార్డు గ్రహీతగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, విప్ లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీ కులగలను చేపట్టి ఎస్సీ ఏబిసిడి వర్గీకర ణ బిల్లునుశాసనసభలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం ప్రవేశపెట్టి ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసి బిసి కులగలనన పారదర్శకంగా చేసి శాసనసభలో తీర్మానం ప్రవేశింపజేసి కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం చేయడానికి పంపినందున సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, సుర కంటి సత్తిరెడ్డి సేవాదళ్ అధ్యక్షులు శ్రీరామ్ అంజయ్య ఆకుల విష్ణు దీకొండ మహేందర్ మండల నాయకులు కడారి తిరుపతి చెట్ల కిషన్ , రవి నాయక్ ముదుగంటి పవన్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, గర్వాంద రమేష్ గౌడ్, కుంచె రాజేందర్, లింగంపల్లి నరేందర్ పెద్ద సత్యం సుంకరి రవి, లైసెట్టి శంకరయ్య, మార్సెట్టి లక్ష్మీనారాయణ, మల్యాల ఎల్లయ్య విజయభాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




పేదలు, మధ్య తరగతి ప్రజలపై పన్నులు వేసి కార్పొరేట్ పెద్దలకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ.... కార్మిక, కర్షక లోకానికి కోతలు పెట్టడం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, సంపన్నులపై బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు విధించడం, ఉపాధి కల్పనకు సహాయపడేలా ప్రభుత్వ పెట్టుబడులను విస్తరించడం, కనీస వేతనాలుకు హామీ బదులుగా అందుకు విరుద్ధమైన పంథాను కేంద్రప్రభుత్వం ఎంచుకుందన్నారు. కానీ ధరల పెరుగుదల, జిఎస్టి వంటి పన్నులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ జక్కుల రమేష్, మండల నాయకులు ఎండిగా రవీందర్ రావు, ఆసాల సారయ్య, రాజేశ్వరరావు, పోచాలు, కిరణ్, ప్రవీణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు 300 డప్పులను పంపిణీ చేసిన పుల్ల ఫ్యామిలీస్ ఛారిటీ ఆర్గనైజేషన్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఛారిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని గ్రామాల డప్పు కళాకారులకు 300 డప్పులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్, రిటైర్డ్ ఏసిపి పుల్ల సంజీవ్, గాయకులు మిట్టపల్లి సురేందర్, సీనియర్ నాయకులు పుల్ల కొమురయ్య, పుల్ల కిషన్, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల కుమార్, పుల్ల రాజేష్, పుల్ల రాజు, అన్ని గ్రామాల నుంచి డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియాను బ్లాక్ చేస్తే చర్యలు

నర్సింహులపేట,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని ఎరువుల షాపుల నిర్వాహకులు యూరియాను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ సంచాలకులు వేల్పుల విజయ చందర్ అన్నారు.బుధవారం మండలంలోని పిఏసిఎస్,మనగ్రోమార్,రైతు సేవాకేంద్రం,భారతి ట్రేడర్సు పెద్దనాగారం గ్రామంలోని ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి,స్టోర్ రిజిస్టర్‌తోపాటు బిల్లు బుక్కులు,ఈపాస్ మిషన్ వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డీలర్లు ఎవ్వరైన ఎక్కువ రేటుకు అమ్మిన,యూరియాను బ్లాక్ చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.షాపు నిర్వాహకులు ప్రతిరోజు స్టాక్ వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ విజయ్ కుమార్,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కెనాల్ నిర్మాణాన్ని రద్దు కోరుతూ సుందరగిరిలో దీక్ష

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ గ్రామం మీదుగా వెళుతున్న హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవెల్లి ప్రాజెక్టులో భాగంగా కెనాల్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ భూములు కోల్పోతున్నామంటూ నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం రోజున గ్రామంలో రైతులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ నివాసాలకు అతి సమీపంలో నుండి కెనాల్ లైన్ వెళ్ళడం వలన తీవ్రంగా నష్టపోతున్నామని, రైతులకు ఎటువంటి ఉపయోగం లేని ఇట్టి కనాల్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలంటూ కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తమకు ఉన్న పది, ఇరవై గుంటల భూమి మొత్తం కెనాల్ నిర్మాణంలో పోతుందని ఆవేదన చెందుతున్నారు. ఈ రిలే దీక్షకు వివిధ పార్టీల నాయకులు సంఘీభావాన్ని, మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి హుండీలోని డబ్బులు ఎత్తుకుపోయారని గౌడ సంఘం నాయకులు తెలిపారు.

## వేసవిలో మంచినీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

### -ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్

ప్రభాత వార్త ఎలిగేడు:



వేసవిలో గ్రామాల్లో మంచినీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఎలిగేడు ఎంపీ ఓ హరీఫ్ హుస్సేన్ అన్నారు బుధవారం ముక్కిరి తోట గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పరిశీలించి లీకులు కాకుండా చూసుకోవాలన్నారు వాటర్ ట్యాంకును పరిశీలించి ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలన్నారు వీరి వెంట అధికారులు కార్యదర్శి పాల్గొన్నారు.

## సహపాఠ్య అంశాలపై అవగాహన కలిగిఉండాలి

గార్ల, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:

విద్యతో పాటు సహపాఠ్య అంశాలపై ప్రతివిద్యార్థిని అవగాహన కలిగి ఉండాలని గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంటు అధికారి(జిసిడిఓ) కె.విజయ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిద్దబోయిన జోగయ్య అధ్యక్షతన వాయిస్ 4 గర్ల్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు ఉన్నత విద్యతో పాటు విద్యార్థులకు సహపఠ్య అంశాలపై సంపూర్ణమైన అవగాహన అవసరమని సూచించారు.

# అశాస్త్రీయంగా వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పతనం తప్పదు

### ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని బిజెపి కుట్ర విష్యత్ కార్యాచరణ చేపడతాం

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న



**చొప్పదండి ప్రభాతవార్త** మాలలను అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆశాస్త్రీయంగా చేసిన వర్గీకరణతో కాంగ్రెస్ పతనం తప్పదని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న అన్నారు ఈ మేరకు తెలంగాణ శాసనమండలిలో అసెంబ్లీలోరిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని బిజెపికాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రతి మాల సైనికుడు రిజర్వేషన్లు ఆమోదిస్తే తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తారని అన్నారు 2011 ప్రకారం రిజర్వేషన్లు ఏ విధంగా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనాల్లో పూర్తి వివరాలు ఉన్నాయని 2024 ప్రకారం అమలు చేయకుండా 13 సంవత్సరాల గ్యాబ్ తో ఏ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆందోళన చెందారు అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు మాలలు దళితులంతా ఐక్యంగా ఉండాలని భావనతో ఉన్నారని రిజర్వేషన్ చేయాలని భావిస్తే 2024 జనాభా లెక్కల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు మాలల సహనాన్ని ఓపికను రేవంత్ రెడ్డి సర్కార్ పరీక్షిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాలలపై విషం చిమ్ము తున్నారని అన్నారు తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని లేకుంటే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు దీనిపై మాలల కార్యచరణ త్వరలో సిద్ధమవుతుందని జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభంభ చేస్తామని హెచ్చరించారు

# ప్రజా పోరాటల కేసులను తక్షణమే ఎత్తివేయాలి

### ..బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



**చొప్పదండి ప్రభాతవార్త** ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నేతల ప్రజా సంఘాల నాయకు లపై ప్రభుత్వాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వని కోరారు చొప్పదండి మండల పరిధిలోని గుమ్లపూర్ గ్రామ ప్రజలు 2019 సంవత్సరంలో అందరు కలిసి నీటి పారుదల లేని తమ గ్రామం లోని చెరువులను నింపాలని రైతులు వేసిన పంటలు ప్రతి సంవత్సరం నీళ్ల లేక ఎండిపోతుంటే రైతులు పెట్టిన పెట్టుబడి రాలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉంటే గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామం నాకు తూర్పున అరకిలోమీటరు దూరంలో శ్రీరాం సాగర్ కెనాల్ నీళ్ల పారుతుంటే పడమర అరకిలోమీటరు దూరంలో గాయిత్రి పంప్ హౌస్ నుండి మధ్య మనేరు నీరు కళ్ల ఎదుటే వెళ్తుంటే గత కెసిఆర్ ప్రభుత్వం పై రైతులందరూ కలసి ధర్నా చేశామని తెలిపారు కుట్రతో కొంత మంది రైతులైన బత్తుల లక్ష్మీనారాయణ వెల్మ బాపు రెడ్డి మునిగాల రాజేందర్ ల పై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు గత ఐదు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేసును ఎత్తివేయాలి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

# మృతిచెందిన ఎస్సై శ్వేత కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**చొప్పదండి ప్రభాతవార్త** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల పరిధిలోని చిల్వ కోడూరు గ్రామంలో గత మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్నకొండకు చెందిన ఎస్సై శ్వేత మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు బుధవారం ఆర్లకొండలోని వారి తల్లిదండ్రులను కలిసి సంతాపం తెలిపి దిగ్భాంతిని వ్యక్తం చేశారు నిరుపేద కుటుంబం నుంచి ఎస్సైగా ఎదిగి అందరికీ చేదోడు వాదోడుగా ఉండే సమయంలో మృతి చెందడం దురదృష్టకరసంఘటనని అన్నారు ప్రభుత్వంతో మాట్లాడి ఎక్స్రేషియా ఇప్పిస్తానని తెలిపారు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటారని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు తక్షణ ఖర్చుల నిమిత్తం అత్యసాహాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా నాయకులు మునగాల సుధాకర్ గౌడ్ నాయకులు మావురం రాములు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ

<u>చొప్పదండి ప్రభాతవార్త</u>

చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ గ జిల్లా స్థాయిలో బహుమతులు పొందిన 3,4,5 తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందిచడం జరిగింది.ఐదవ తరగతిలో ప్రథమ బహుమతి శ్రావణి, ద్వితీయ బహుమతి గౌతమి, నాల్గవ తరగతి ప్రథమ బహుమతి లహరి, ద్వితీయ బహుమతి స్వాద్విన్ కుమార్, మూడవ తరగతి ప్రథమ బహుమతి శ్రీలక్మి, ద్వితీయ బహుమతి నిశాంత్. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్ , టీచ్ ఫర్ చేంజ్ బాద్యులు సాయన్న , ఉపాధ్యాయులు శంకరయ్య, విజయలక్ష్మి, కనకయ్య శశికల పాల్గొన్నారు. బహు మతులు పొందిన విద్యార్థులను మండల విద్యాధికారి అభినందించారు



# సహకార సంఘాన్ని సందర్శించిన ఒడిశా రాష్ట్ర బృందం



**చొప్పదండి ప్రభాతవార్త** పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఒడిశా రాష్ట్ర బృందం బుధవారం సందర్శించారు ఈ మేరకు ఒడిశా రాష్ట్ర కో ఆపరేషన్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఆర్ సి ఎస్ సంతోష్ కుమార్ సాహు తోపాటు మరో 20 మంది సభ్యుల బృందం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ఒడిశా బృందం సంఘం పనితీరును, రైతాంగానికి అందుతున్న సేవల గురించి, సంఘం దేశంలోనే అత్యున్నత సంఘంగా పేరు తెచ్చుకోవడం వంటి విషయాలపై ఆరా తీశారు. సంఘం సాధించిన అభివృద్ధిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ , పి డి సి ఇంచార్జి విష్ణు వర్ధన్ రెడ్డ అభినవ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, సహకార సంఘం ముఖ్య కార్య నిర్వహణ అధికారి కళ్లెం తిరుపతి రెడ్డి, పలువురుసిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద మధ్యతరగతి రైతు సంక్షేమానికి పెద్దపీట

### ..మండల అధ్యక్షులు మొగిలి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి రైతు సంక్షేమానికి పెద్దపీటవేసేలా ఉందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ తాజా మాజీ ఎంపిటిసి తోట కోటేష్ బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి మొగిలి సారయ్య ఊకంటి నరసింహారెడ్డి బత్తిని ప్రశాంత్ శివశంకర్ కొత్తూరు భూమయ్య తాటికొండ కుమార్ మధుసూదన్ రెడ్డి ఎడ్ల సురేష్ ముద్దం చందు విటల్ రమేష్ వెంకటరమణ దయ్యాల శేఖర్ జిట్ట కుమార్ చల్ల అనుష్ గుర్రం సమరసింహారెడ్డి రాజిరెడ్డి గంగారం రాజేందర్ గంగు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న తూడి లచ్చన్న

*<u>గంగాధర.. ప్రభాత వా ర్త</u>*



గంగాధర మండలం మల్లాపూర్ గ్రామం లో తుడి లచ్చన్న నివాసం లో బోయిన్పల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామని చెందిన కోటేపల్లి పద్మ రోజువారి కూలి పనులకు వెళ్తుంటాది. కూలీ పనికి వెళ్లగా తలకు దెబ్బతగిలి బ్రెయిన్ స్లో బ్లడ్ క్లాట్ అయింది.హాస్పిటల్ లో అడ్మిట్ అయింది.ఈ విషయం టి ల్.యువసేన. సామాజిక వేత్త.తూడి లచ్చన్న.. దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 10000 /ఆర్థిక సహాయం చేశారు. వీరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన

*<u>వీణవంక, ప్రభాత వార్త:</u>*

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి వాసులు గత వారం రోజులుగా తమకు త్రాగు సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బుధవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసనకు దిగారు. వెంటనే పంచాయితీ సెక్రటరీ స్పందించి త్రాగు నీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. దీనిపై పంచాయితీ సెక్రటరీ సుష్మా ను ఫోన్ లో వివరణ కోరగా స్పందించలేదు.



# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం సరికాదు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులకై పోరాడుతున్న తాజా మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లులకై తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఛలో సెక్రటేరియట్ సిఎం, మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపు మేరకు మండల తాజా మాజీ సర్పంచ్‌లను కొనరావుపేట పోలీసులు అదుపులోకి తీసుకొని సుమారు 5గంటల పాటు పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తెచ్చి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేశామని, 14 నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. తమకు అనుకూలమైన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం సర ్పంచ్‌లపై కక్షపూరితంగా వ్యవహరించడం తగదని, వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్‌లు వంశీకృష్ణా రావు, కదిరి శ్రీనివాస్, రాములు నాయక్, మాట్ల అశోక్, సంతోష్ తదితరులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జిల్లా షెడ్యూలు కులాల సహాయ సంక్షేమ అధికారిని విజయలక్ష్మి**

చందుర్తి జనవరి 5 ప్రభాతవార్త:

సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారిని విజయలక్ష్మి అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూలు కులాల సహాయ సంక్షేమ అధికారిని విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ వివరాలలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు నెలకు రెండుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ ప్రతిరోజు అల్పాహారం అందిస్తున్నార అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు, విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ సక్రమంగా అందడంతో వార్డెన్ రవీంద్ర స్వామిని జిల్లా సంక్షేమ సహాయ అధికారి విజయలక్ష్మి అభినందించారు, వసతి గృహంలో వంటగదులను, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ లో వంట సామాగ్రిని పూర్తిస్థాయిలో పరిశీలించారు,



వంటసామాగ్రి శుభ్రంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు, అలాగే స్నానపు గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు , ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర స్వామి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చల్మెడ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సెస్ రిటైర్డు ఉద్యోగి మద్దూరి రామ్ రెడ్డి తల్లి శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు బుధవారం పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, భూమా రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, శివ తేజ తదితరులున్నారు.

## ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపిడిఓ తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ సురేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా రిజిస్టర్లను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంపై ఆరా తీశారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, మెరుగైన విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందించే గుడ్లు, పౌష్టికాహారం పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలని, పిల్లల ఎత్తు బరువులను నిత్యం తనిఖీ చేస్తూ, చిన్నారుల తల్లిదండ్రులకు సూచనలు చేయాలని సూచించారు.

## పేదలకు వరంగా కేంద్ర బడ్జెట్

**- మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంలా ఉందని మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 60, 70వేల రూపాయల జీతం ఉన్నటువంటి మధ్య తరగతి ఉద్యోగులతోపాటు 12లక్షల వరకు ఎటువంటి ఐటి లేకుండా బ్యాంక్‌లో వేసుకునే వెసులు బాటును కల్పించినందుకు ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం పట్ల ఈ దేశ ప్రజల తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నారని, కనీసం రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు రైతు బంధు వేయలేదని, అలాంటిది కాంగ్రెస్ నాయకులు కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడటం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రానికి వస్తున్నటువంటి ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వం వాటా 75శాతం ఉంటుందని, తెలంగాణ రాష్ట్రానికి రైల్వే నిధులు 5,337 కోట్లు మంజూరు చేయించారని, రైతుల విషయానికొస్తే వారు తీసుకునేటువంటి డిఏపి గానీ, యూరియా గానీ ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో విత్తనాలు, మందులు సప్లై చేస్తుందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత సబ్సిడీ ఇస్తుందో తెలియజేయాలని అన్నారు.

## ఎల్‌ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎల్. సుధాకర్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేములవాడ వార్త

## మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

చందుర్తి, ప్రభాతవార్త:



మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్ ల ఫోరం జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ దుమ్ము అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య లు అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులకై పోరాడుతున్న తాజా మాజీ సర్పంచ్ల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. పెండింగ్ బిల్లులకై తాజా మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన చలో సెక్రటేరియట్ సీఎం,మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపు మేరకు చందుర్తి మండల తాజా మాజీ సర్పంచ్లను పోలీసులు అదుపులోకి తీసుకొని సుమారు 5 గంటల పాటు పోలీసుల అదుపులో ఉన్న తాజా మాజీ సర్పంచ్ లకు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తెచ్చి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారని, 14 నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. తమకు అనుకూలమైన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం సర్పంచుల పై కక్షపూరితంగా వ్యవహరించడం తగదని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, ఆయిలేని కమలాకర్ రావు, రాపల్లి గంగాధర్, లింగంపల్లి కరుణాకర్, మ్యాకల పర్శరాములు, గట్టు లక్ష్మీనారాయణ, ఉన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ.1కోటి 87లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1కోటి 87లక్షల 20వేల 966 రూపాయలు వచ్చినట్లు ఈఓ వినోద్ తెలిపారు.



ఆలయ హుండీ ఆదాయాన్ని ఓపెన్ స్లాబ్‌లో బుధవారం లెక్కించారు. ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రత నడుమ ఈ హుండీ లెక్కింపు కొనసాగింది. హుండీ లెక్కింపులో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. కాగా నగదు రూ.1కోటి 87లక్షల 20వేల 966 రూపాయలు రాగా, బంగారం 115 గ్రాముల 900 మిల్లీగ్రాములు, వెండి 9కిలోల 500 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ బహిరంగ సభకు విరాళం

చందుర్తి జనవరి 5 ప్రభాతవార్త:

హైదరాబాద్ లో జరగబోనున్న ఎమ్మార్పీఎస్ బహిరంగ సభకు వేములవాడ గ్రామీణ మండలం కోనాయ పల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ బుధవారం విరాళాలు అందజే శారు,కోనాయిపల్లి, బండపల్లి,ఎన్గల్,కిష్టంపేట, రామన్నపేట, మూడపల్లి నూకలమర్రి ఏడు గ్రామాలకు ఒక్క గ్రామానికి రూపాయలు 5000 చొప్పున అంబేద్కర్ సంఘ నాయకులకు శ్రీనివాస్ అందజేశారు, ఎమ్మార్పీఎస్ బహిరంగ సభకు ఆర్థిక సహా యం అందజేసిన శ్రీనివాస్ ను ఆయా గ్రామాల ప్రజల అభినందించారు. నాయకులు మల్యాల గంగ నర్సయ్య కుమ్మరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన... పల్లె దవాఖానను పరిశీలించిన అధికారులు

## ప్రారంభమైన వైద్య సేవలు

రామగిరి ప్రభాతవార్త:





పల్లె దవాఖానకు మోక్షం ఎప్పుడు అనే శీర్షిక ఈనెల 4న వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి డిఎంహెచ్వో అన్న ప్రసన్న కుమారి స్పందించారు. ముస్త్యాల గ్రామంలోని నూతనంగా నిర్మించినటువంటి పల్లె దవాఖానను డిఎంహెచ్ఓ బుధవారం పరిశీలించారు. ఈ దవాఖాన ప్రారంభించి సంవత్సరం పూర్తయినప్పటికీ వైద్య సేవలు అందించకపోవడానికి గల కారణాలను అధికారులను, సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే తాగు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఎం.ఎల్.హెచ్.పి డి.రూప ఆధ్వర్యంలో బుధవారం నుండే వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు ఓపి సేవలు నిర్వహించాలని, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4:00 వరకు వైద్య సేవలు అందించాలన్నారు. పల్లె దవాఖానలోని వైద్య సేవలు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని డిఎంహెచ్ఓ కోరారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సీతారామయ్య, ఏఎన్ఎంలు శోభారాణి, స్వరూప, ఆశ వర్కర్లు నీలా, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆసియా నిషత్ పాల్గొన్నారు. పల్లె దవాఖాన లో వైద్య సేవలను ప్రారంభించిన డిఎంహెచ్ఓ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, నిరుపయోగంగా పడి ఉన్న పల్లె దవాఖాన ను వినియోగంలోకి తీసుకురావడానికి వార్త దినపత్రికలో శీర్షిక ప్రచురించడం వలన మా సమస్యలు పరిష్కారం అయ్యాయని, ఇకమీదట ఇక్కడే మాకు వైద్య సేవలు అందుతాయని స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం, మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ, ఎస్సీ వర్గీకరణ పై అసంబ్లీ లో బిల్లు పాస్ చేసిన సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ తరుపున పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదల వెంకన్న, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు కిషన్ జి, ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, మాట్లాడుతూ శాసనసభ లో మంగళవారం రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నందున ఎన్నో ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న బిసి కులఘనన ను, ఎస్సీల వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి అని సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు గత 30 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా కులగానణ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీల లో భాగంగా బీసీలకు, ఎస్సీ లకు సంబంధించిన ఏ బి సి డి కుల వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ముందుకు నడిపించి బిల్లును పాస్ చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సెక్రెటరెట్ ముట్టడికీ ముందస్తుగా మంథని మండల మాజీ సర్పంచుల అరెస్టు

మంథని ప్రభాతవార్త:

చలో సెక్రెటరెట్ ముట్టడికి ముందస్తుగా మంథని మండల మాజీ సర్పంచులు అరెస్ట్ గత ఐదు సంవత్సరాలు కష్ట నష్టాలు ఓర్చుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకొని గత 12 నెలలుగా అనేక రకాలు ఉద్యమాలు చేస్తున్నామని బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అని ఇలా ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుందని మా బిల్లులు ఇవ్వాలని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా మేము ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ముఖ్యమంత్రి హోమ్ మినిస్టర్ మాబిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని బుధవారం మంథని మండల మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం ఏయమైనా చర్యగా భావిస్తున్నాం, ప్రజా పాలన అంటే ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో పనులు చేసి బిల్లును రాక అప్పుల పాలైతే మాకు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రజలు అన్నీ చూస్తున్నారు. పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అన్నారు. కానీ



ఈరోజు పల్లెలన్నీ మురికి కొంపలుగా మారాయి మీకు చిత్తశుద్ధి ఉంటే ముందు పల్లెలను అభివృద్ధి చేయండి కానీ మీ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు మా బిల్లులు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటాం అని హెచ్చరిస్తున్నాం.

# తెలంగాణ సీడ్ ద్వారా రైతులకు అందుబాటులో విత్తనాలు

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రైతాంగం కోసం తెలంగాణ సీడ్ ద్వారా నాణ్యమైన విత్తనాలు అందించినట్లు రాష్ట్ర స్వీట్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఆక భవన్లో కిసాన్ సెల్ చైర్మన్ ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ సీడ్ ద్వారా నాణ్యమైన విత్తనాలు అందుబాటులో తీసుకోవచ్చు నాణ్యమైన పంటలు పండించుకునే విధంగా తోడ్పాటు అందిస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమ్నత్త చేస్తూ వారికి సలహాలు సూచనలు అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతులు ఆనందం మరింత వెళ్ళు విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని ఆర్థికంగా ఎదగాలని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. తొమ్మిది రోజులపాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు కవిత తో పాటు అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్తో పాటు పాల్గొన్నారు.

# మంథని వార్త



## మాలలకు అన్యాయం జరిగితే సహించం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మాలలకు అన్యాయం జరిగితే సహించమని జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గ నాయకులు ప్రభుత్వంపై బుధవారం అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ వెలువరించిన తీర్పు ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నిర్వహించిన సమగ్ర ఇంటింటి కులదరణ సర్వే ప్రకారం కాకుండా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం మాలలకు వర్గీకరణలో సరైన రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు రాజలింగు, మండల ఉపాధ్యక్షుడు బండారి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మంథనిరూరల్ప్రభాతవార్త:



మంథని మండలంలోని నాగారం గ్రామంలో గత కొన్ని నెలలుగా జరిగిన ఆత్మహత్యల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆత్మహత్య ల నివారణ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య శాఖకు చెందిన ప్రోగ్రామ్ అధికారులు పాల్గొని వారి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ మీరు బతకండి మరియు బ్రతకనీయండి అందుకు ఇతరుల బాధలను వినండి మీ ప్రియమైన వారి కోసం మీ సమయాన్ని వెచ్చించండి వారు బతికున్నప్పుడే వారి బాధలను అర్థం చేసుకోండి వారి కోసం మీ వద్ద ఉంటే డబ్బును ఖర్చు చేయండి వారి అవసరాలు తీర్చండి వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించండి అని అన్నారు. సమస్యలు వస్తే కుటుంబంలోని అందరూ కూర్చొని మాట్లాడుకోండి ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది అని అన్నారు. విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులు కాకుంటే మరి ఒకసారి పరీక్ష రాయవచ్చు ఏమైనా మానసిక సమస్యలు ఏర్పడినచో ఉచిత సలహాల కొరకు 14416 అను టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది దీనికి అవసరమైనచో ఫోన్ చేయవచ్చు నని శిక్షణ పొందిన నిపుణులు సలహాలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉద్యతం చేస్తాం

మంథనిరూరల్ ప్రభాతవార్త:

రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి సీఐటీయూ నాయకులు చిప్పకుర్తి చందు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు ఉద్యమాలను పరిగణలోకి తీసుకోకుండా కనీస మద్దతు ధర చట్టం చేయటం లేదని బడ్జెట్లో వ్యవసాయానికి అతి తక్కువ నిధులను కేటాయించి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, అశోక్, శేఖర్, భాగ్య, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

గొల్లపల్లి ప్రభాతవార్త :



అసెంబ్లీలో మంగళవారం బీసీ కులగణన బిల్లు, ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గొల్లపల్లి మండల కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని వర్గాల అభివృద్ధి కోరుకునే పార్టీ అనీ అన్నారు ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా బీసీ కులగణన బిల్లు అమలు చేయడం ద్వారా బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. ఎస్సీ , ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కు ఆమోదం తెలపడం ద్వారా ఎస్సీలలో వెనుకబడినటువంటి వివిధ కులాలకు న్యాయం జరుగుతుందని ఇంతటి చారిత్రక నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్ కట్ల లక్ష్మణరావు, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, కాసారపు అరవింద్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆవునూరు శ్రీధర్, నాయకులు రాపల్లి గంగన్న, లంబ లక్ష్మణ్, గురుజల బుచ్చిరెడ్డి, నేరెళ్ల మహేష్, చిర్ర దిలీప్, శ్యామ్, గంగాధర్, రవి, వెంకటేష్, విక్రమ్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ధర్మారం బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

ధర్మారం ప్రభాతవార్త :



ధర్మారం మండలం ధర్మపురి బంజేరుపల్లి గ్రామానికి చెందిన ఆల్ ఇండియా తెలంగాణ బంజారా సేవ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్సావత్ భాస్కర్ నాయక్ గురువారం గుజరాత్ లోని అమితా బాద్ లో ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళగా అక్కడి గిరిజన నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు విద్యారంగంలో ముందుండి ఆర్థికంగా బలపడాలని సూచించారు, దేశవ్యాప్తంగా గిరిజన మహిళలు పురుషులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని ప్రతి గిరిజనుడికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అండగా ఉండి న్యాయం చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గుజరాత్ బంజారా సేవా సంఘ్ జిల్లా నాయకులు రోషన్ రాథోడ్, ప్రతిప్ బంజారా, రాహుల్ బంజారా, దిల్ రాజ్ లావుడియా, రోహిత్ సావన్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో అవగాహన క్యాన్సర్ ర్యాలీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీ ప్రారంభించి, మాట్లాడుతున్న ధర్మారం ఎంపీడీవో ఐనవోలు ప్రవీణ్ కుమార్, ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్, ధర్మారం మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుదీప్, మండల ఇంజనీరింగ్ అధికారి రాజశేఖర్, ధర్మారం కార్యదర్శి రవి, రీజినల్ చైర్మన్ లయన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ లయన్ డాక్టర్ కామని శ్రీనివాస్, డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ లయన్ సామా ఎల్లారెడ్డి, రీజినల్ సెక్రటరీ లయన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లయన్ ఇప్ప మల్లేశం, కార్యదర్శి లయన్ ఎండి ముజాహిద్, కోశాధికారి లయన్ కట్ట రమేష్, పి ఆర్ ఓ లయన్ విట్ట రవి, లయన్ సభ్యులు కుంట రాజు, ఈగం ప్రసాద్, అక్కినపల్లి చంద్రయ్య, ఆశ కార్యకర్తలు లావణ్య, రూప, సాధన జూనియర్ కళాశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మారం అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ మీదుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ నివారణ కోసం శపథం చేశారు.

## సామాజిక సేవలో ముదుగంటి అనంత రెడ్డి ట్రస్ట్

### -గుల్లకోట క్రికెట్ జట్టుకు జెర్సీలు అందజేత


ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో ముదిగంటి అనంత రెడ్డి ట్రస్ట్ సేవలకు ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోంది, యువతకు పలు రకాలుగా ప్రోత్సాహాన్నిస్తుంది, దానిలో భాగంగా ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రోజున ముదుగంటి అనంతరెడ్డి ట్రస్ట్ ద్వారా గుల్లకోట క్రికెట్ టీం నకు బహుమతిగా జెర్సీలు అందజేశారు, ఈ సందర్బంగా ట్రస్ట్ నిర్వాహకులు ముదిగంటి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, ట్రస్టుకు క్రియాశీలక సభ్యులుగా జాగిరి మహేష్ ,గుండ తిరుపతి, దాసరి రాజేష్ , ఎం.డి రఫీ, గుంటుకుల నరేష్, బిసగోని తిరుపతి, గోనే సురేష్, బెత్తపు జనార్దన్, జక్కుల స్వామి, జైనపురం సాయి లను నియమించదం జరిగిందని, అలాగే పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం, విద్యాభివృద్ధి, క్రీడల్లో ఆసక్తి పెంచడం, నీటి పొదుపు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట వంటి 5 ప్రధాన అంశాలు ఎజెండాగా ముదిగంటి అనంత రెడ్డి ట్రస్టు కొనసాగుతుందని ఫౌండర్ వెంకట రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పొన్నం లక్ష్మణ్, ఎం.డి హఫీజ్, బొంగోని వెంకటేష్, బిసగోని రాజు, చందు, జంగిలి రాజేశం, గొనె వెంకటేష్, మూల ప్రశాంత్, గుండ నిలేష్, గుజ్జేటి వేణు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా పిఆర్‌టియు టీఎస్

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని లొత్తునుర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) గత శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. పి ఆర్ టి యు టీ ఎస్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి బుధవారం లక్ష రూపాయలు చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. వారు మాట్లాడుతూ సంఘానికి క్రియాశీలకంగా వ్యవహరించిన వారి కుటుంబానికి అండగా ఉండటం సంఘం బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్. గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## ఐదు మండలాల క్రికెట్ టోర్ని ప్రారంభం

గొల్లపల్లి ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని లొత్తునూరు గ్రామంలో గొల్లపల్లి, పెగడపల్లి, ఎండపల్లి , వెల్కటూర్ ,బుగ్గారం ఐదు మండలాల క్రికెట్ టోర్నమెంటును లొత్తునూరు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంతరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్ లు ప్రారంభించారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. టోర్నమెంట్లో భాగంగా 40 టీములు పాల్గొంటున్నారని విజేతలకు మొదటి బహుమతి 15000 రూపాయలు, రెండవ బహుమతి 7వేల రూపాయలను అందించనున్నట్టు నిర్వాహకులు ఆకలి సుమన్ గౌడ్, అంకతి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లొత్తునూరు కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ ఆకుల సుమన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గాజుల రామ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటుకుల నరసయ్య, ప్రశాంత్, జాన్, కాళ్ళ రమేష్, మైదం శంకరయ్య, గుంటుకుల చందు, బోనాల రత్నయ్య, చిరుత తిరుపతి, కొండయ్య, పొన్నం స్వామి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్, గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త:



భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ యమ ధర్మరాజు ఆలయంలో అర్చకులు, వేద పండితులు బుధవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం శ్రీ సూక్తం లక్ష్మీ సూక్తం మన్య సూక్తంతో పూజలు, అభిషేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమం నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కటారి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం రవీందర్ లత కుమార్తె స్పందన ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా పాప చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా మాజి గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు. వెంట కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాశ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ కస్తూరి హరికిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రిష్టపేట రమేష్ రెడ్డి, పురాణం అంజి, ఇజ్జగిరి రమేష్, బాలే తిరుపతి, చిలుముల తిరుపతి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత సముదాయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 10 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఫిబ్రవరి 10 రోజున ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని సూచించారు. మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17 నాడు మాప్ అప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫ్ఫెక్టులు ఏమి ఉండవని ప్రజల్లో, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు .ఈ సమావేశం లో డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్ ,జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

**-జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి**


**-ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలి**

**-ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు**

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాల (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 10 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గుట్టపైన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎం.పి.డి.ఓ. ను ఆదేశించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్. టి. సి. బస్సులను సమయ పాలనలో నడపాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (జాతర) ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొండ చివరి





ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు అర్చన చేసి కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఇంచార్జీ డి.పి.ఓ. మదన్ మోహన్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ నాయిని సుప్రియ, ఎంపిడిఓ స్వరూప, ఎంఆర్ఓ రమేష్, నల్లగొండ ఆలయ ఈ.ఓ.వెంకన్న, దేవాదాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో ఆకుల రాజయ్య మనవరాలు ఆరోగ్య రీత్యా నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అయింది. చికిత్స నిమిత్తం రూ. 5,00,000 అవుతాయని వైద్యులు తెలుపగా ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల నర్సింగం దృష్టి కి తీసుకువచ్చారు. వారు ఆకుల రాజయ్య కుటుంబాన్ని తీసుకొని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరించారు. ఆకుల రాజయ్య మన కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకులు అని, ఇలాంటి నాయకులు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ లో ఉంటడం అభినందనీయం అని, అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నా పైన ఉందని ఓదార్చి వెంటనే మేడిపల్లి సత్యం నిమ్స్ డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పాప తండ్రి ఆకుల రవి కి ఎల్ఓసి అందించారు. ఈ సందర్బంగా ఆకుల రవి కుటుంబం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, వరాల నర్సింగంకి ధన్యవాదాలు తెలియజేశారు.



# విద్యార్థులు జీవనం నైపుణ్యం పెంపొందించుకోవాలి

**-డిఈవో జనార్దన్ రావు**

శంకరపట్నం, ప్రభాతవార్త:



విద్యార్థినిలు జీవన నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు సూచించారు. బుధవారం శంకరపట్నం మండలం కేశవపట్నం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వాయిస్ 4 గర్ల్స్ సంస్థ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు జిల్లాలోని కేజీబీ పాఠశాలలో పది రోజులుగా 7 8 9 తరగతుల విద్యార్థినిలకు దిశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పది రోజులపాటు శిక్షణలో విద్యార్థినిలకు భవిష్యత్తు జీవన ప్రమాణాలు మంచి లక్షణాలు విద్యా ప్రమాణాలపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ఈ సి ఓ కృపారాణి, ఎంఈఓ లక్ష్మీనారాయణ, కెజిబివి ప్రత్యేక అధికారి మాధవి లు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్‌దే

**-కాంగ్రెస్ పార్టీలో యువతకి పెద్దపీట**

**-రేవంత్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో యువజన కాంగ్రెస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ కు గెలుపు అని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.. బుధవారం కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరయ్యారు..నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా యువత కష్ట పడి పని చేయాలని పిలుపునిచ్చారు... తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందన్నారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కరీంనగర్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం శుభపరిణామమని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు... నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వాటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు.. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందన్నారు.. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ప్రకటించగానే ఆయన గెలుపు ఖాయమైందన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి నరేందర్ రెడ్డి కి అత్యధిక మెజార్టీ ఇస్తామని వెల్లడించారు.. రానున్న 20 రోజుల్లో ప్రతి యువజన కార్యకర్త ఒక్కొకరు 200 ఓట్లు వేయించాలని పిలుపునిచ్చారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర ఉంటుందని పునరుద్ఘాటించారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాడాల రాహుల్,అవినాష్ గౌడ్, వెంకటేష్, ముత్యం శంకర్,ఫహద్ బీరం రాజేష్ గుర్రం వాసు, మునిగంటి అనిల్, , బండి కిషన్ రెడ్డి, ఆంక్ష రెడ్డి, వినూత్న రెడ్డి ,జెరిపోతుల వాసు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ సందర్బంగా పలు గౌడ సంఘ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు అంకం సతీష్ ధనేశ్వర్ రావు తిరుపతి రాజు మనోజ్ తదితరులు ఉన్నారు.

